జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

సంపుటి 13 సంచిక 306 విశాఖపట్నం గురువారం 22 జులై 2021 8 పేజీలు వెల : 5.00

కేంద్రంతో కయ్యానికి రెడీ అవుతున్న జగన్..!!

విజయవాడ, జూలై 21, ప్రజాపాలన ప్రతినిధి: కేంద్రం మీద వైసీపీ గుర్రుగా ఉంది. ఇది ఆ పార్టీ నాయకుడు విజయ సాయిరెడ్డి మాటలలో స్పష్టంగా తెలిసిపోతోంది. కేంద్రం సవతి తల్లి ప్రేమను చూపిస్తోందని, ఏపీ పట్ల వివక్ష చూపుతోందని కఠినమైన మాటలనే ఆయన వాడారు. దీనిని బట్టి చూస్తూంటే కేంద్రంతో ఢీ కొట్టాలని వైసీపీ డిసైడ్ అయిందా అన్నదే ఇక్కడ చర్చ. ఇలా ఎందుకు అకస్మాత్తుగా జగన్ నిర్ణయం తీసుకున్నారు అన్నదే ఇక్కడ డౌట్. జగన్ కి ఇపుడు వేరే దారి లేదు. అందుకే కేంద్రం మీద పోరాటానికి ఆయన రెడీ అయిపోయారు అన్న మాట వినిపిస్తోంది. జగన్ రెండేళ్ల ఏలుబడిలో చాలా సహనంతో ఉన్నారు. వీలున్నంతవరకూ అప్పులు చేసుకుంటూ ఏపీ బండిని నడిపించారు. కరోనా వంటి విపత్కర పరిస్థితులు ఏర్పడినా కూడా కేంద్ర సాయం లేకపోయినా ఏపీలో ఏదో రకంగా సర్దుబాటు చేసుకున్నారు. ఇక జగన్ వల్ల అసలు కావడంలేదు. ఆయన చేయాల్సింది కూడా ఏమీ లేదు. అన్నింటా అప్పులు చేశారు, ఇక అవి వచ్చే దారి కూడా లేదు. కేంద్రమే ఆదుకోవాలి. కానీ కేంద్రం తీరు చూస్తే అసలు ఖాతరు చేయడంలేదు. ఇలా అనేక కారణాలు కలుపుకుని అసహాయతతో కూడా ధర్మాగ్రహంగానే జగన్ ఇపుడు కేంద్రం మీద దండెత్తుతున్నారు అంటున్నారు. నాడు చంద్రబాబు నాలుగేళ్ళ పాటు కేంద్రంతో సావాసం చేసి చివరి ఏడాది మోడీని దుయ్యబెడుతూ బయటకు వచ్చారు. అది వర్కౌట్ కాలేదు. ఎందుకంటే రెండు పార్టీలు చివరి దాకా కలసే ఉన్నాయన్న అభిప్రాయం జనాల్లో బలంగా ఉంది. దాంతో బీజేపీ తప్పులతో పాటు బాబు తప్పులూ ఉన్నాయని జనాలు గట్టిగా నమ్మి ఓడించారు. ఇపుడు జగన్ కేంద్రం మీద తిరగబడాలని అనుకుంటున్నారు. పైగా ఇది రైట్ టైమ్ అని కూడా భావిస్తున్నారు. కేంద్రంతో వైసీపీకి పొత్తు ఏమీ లేదు. పైగా రెండేళ్ళుగా సాయం కూడా ఏమీ చేయలేదు. ఇపుడు బీజేపీ మీద జనాలలో వ్యతిరేకత గట్టిగా ఉంది. అందువల్ల తాను ఎదురుతిరిగితే జనాలు తన వైపే ఉంటారు అన్న లెక్కతోనే జగన్ ఇలా చేశారు అంటున్నారు. ఇక జగన్ కి కేంద్రం అంటే భయం అని టీడీపీ సహా ఇతర విపక్షాలు పదే పదే విమర్శలు చేస్తున్నాయి. జగన్ అది తప్పు అని నిరూపించడానికి కూడా మోడీ తో ఢీ కొడుతున్నారు. దీని వల్ల పోయేది ఏమీ లేదు అన్నది కూడా ఆయన ఆలోచనగా ఉందిట. బెయిల్ రద్దు అయి జైలు కి వెళ్ళినా కూడా జనాల్లో సానుభూతి వస్తుంది, రాజకీయ వేధింపుల ఖాతాలో ఇది జమ అవుతుంది అని కూడా ఆలోచిస్తున్నారుట. మొత్తానికి బీజేపీకి ఎదుర్కోవడానికి ఇదే టైమ్ అని జగన్ అనుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ పీకల్లోతు కష్టాల్లో ఉంది. ఆర్థికంగా కూడా ఇబ్బందులు పడుతుంది. చివరకు సరైన సమయంలో ఉద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేని పరిస్థితి. ఈ పరిస్థితుల్లో కూడా కేంద్ర ప్రభుత్వం ఏపీని ఆదుకోవడం లేదు.

(మిగతా 2లో..)

టీటీడీ వారసత్వ అర్చకుల నియామకంపై ప్రభుత్వం కీలక నిర్ణయం

విజయవాడ : తిరుమల తిరుపతి దేవస్థానంలో అర్చకుల శాశ్వత నియామకంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. టీటీడీలో వంశపారంపర్యంగా వచ్చే అర్చకుల శాశ్వత నియామకంపై ఏక సభ్య కమిటీని నియమించింది. వారసత్వ అర్చకుల వ్యవస్థ బలోపేతం, క్రమబద్ధీకరణ కోసం ఏర్పాటు చేసిన కమిటీ టీటీడీలో వారసత్వ అర్చక విధానాన్ని మరింత బలంగా అమలు చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలను సూచించనుంది. ఇందుకు హైకోర్టు రిటైర్డ్ జడ్జి బి. శివ శంకర్‌రావుని కమిటీ ఛైర్మన్‌గా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసింది. దీనిపై అధ్యయనం చేసి 3 నెలల్లోగా నివేదిక ఇవ్వాలని ఏక సభ్య కమిటీని కోరింది ఏపీ ప్రభుత్వం. కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఈ తరహా వారసత్వ అర్చకుల శాశ్వత నియామకం ఉందని పేర్కొన్న ప్రభుత్వం.. టీటీడీ అర్చకులు, భక్తుల నుంచి వచ్చిన వేర్వేరు విజ్ఞప్తుల మేరకు ఏక సభ్య కమిటీ నియమించినట్టు స్పష్టం చేసింది.

తెలంగాణ ప్రభుత్వం నీటిని అక్రమంగా వాడుకుంటోంది: మైసూరారెడ్డి

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం అక్రమంగా నీటిని వాడుకుంటోందని మాజీమంత్రి మైసూరారెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణకు ఈ విషయాన్ని ఏపీ ప్రభుత్వం ఎందుకు చెప్పలేకపోతోందని తప్పుబట్టారు. ఇద్దరు సీఎంలు కూర్చుని మాట్లాడుకోవచ్చుకదా అని సూచించారు. ఎందుకు భేషజాలు అడ్డం వస్తున్నాయని ప్రశ్నించారు. ఇతర రాష్ట్రాల సీఎంలు నీటి సమస్యలను చర్చించుకోవడం లేదా అని ప్రశ్నించారు. ఈ పరిస్థితి ఏపీకి మంచిది కాదని హితవుపలికారు. కేంద్రం నోటిఫికేషన్ గ్రేటర్ రాయలసీమ ప్రాజెక్టులకు గొడ్డలిపెట్టని మైసూరారెడ్డి పేర్కొన్నారు.

నడ్డా గోవా పర్యటన ఖరారు

న్యూఢిల్లీ: వచ్చే ఏడాది గోవా అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా రెండ్రోజుల గోవా పర్యటన ఖరారైంది. ఈనెల 23, 24 తేదీల్లో ఆయన గోవాలో పర్యటించనున్నారు. తొలుత ఈనెల 12న ఆయన గోవాలో పర్యటించాల్సి ఉండగా కారణాంతరాల వల్ల రద్దయింది. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్ సారథ్యంలోని ప్రతినిధుల బృందం మంగళవారంనాడు న్యూఢిల్లీలో ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్‌షా, పలువురు కేంద్ర మంత్రులను కలుసుకుంది. స్వదేశ్ దర్శన్ స్కీమ్ కింద సుందరీకరణ చేపట్టిన చారిత్రక అగువడ జైలును ప్రారంభించాల్సిందిగా ప్రధానిని ప్రమోద్ సావంత్ కోరారు. ఆత్మనిర్భర్ స్వయంపూర్ణ ప్రోగ్రాం కింద గ్రామ పంచాయతీలను ఉద్దేశించి ప్రసంగించాల్సిందిగా కూడా విజ్ఞప్తి చేశారు. గోవాలో ప్రస్తుతం కోవిడ్ పరిస్థితి, థర్డ్ వేవ్‌కు సన్నద్ధతపై వివరించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, గోవాలోని 40 స్థానాల్లో 28 స్థానాలు బీజేపీవేనని, కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో నాయకత్వమే లేదని తెలిపారు. కాంగ్రెస్ నేతలు ఎన్ని వాగ్దానాలు చేసినా గోవా ప్రజలు తెలివైన వారని, కాంగ్రెస్ పార్టీని సీరియస్‌గా తీసుకోరని చెప్పారు.

వెనుకబడిన వర్గాల ఉనికిని కాపాడేందుకే..

56 కార్పొరేషన్లు ఏర్పాటు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

అమరావతి,జూలై 21, ప్రజాపాలన ప్రతినిధి: వెనుకబడిన వర్గాలలోని ప్రతి బిడ్డ... సంపన్న వర్గాల పిల్లలకు పోటిగా విద్యనభ్యసించాలనేది సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆశయమని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో బుదవారం నిర్వహించిన రాష్ట్ర కృష్ణబలిజ కార్పొరేషన్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాల ఉనికిని కాపాడేందుకు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేశామని ఆయన గుర్తు చేశారు. వైఎస్సార్‌సీపీ కులాల రాజకీయాలు, ఓటు బ్యాంకు రాజకీయాలు చేసే పార్టీ కాదని, వైఎస్ జగన్‌కు పార్టీలతో పొత్తులు పెట్టుకొని అధికారంలోకి వచ్చేలా రాజకీయాలు చేయడం రాదని సజ్జల అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకం ద్వారా ప్రజలు లబ్ది పొంది అభివృద్ధి చెందాలనేది ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన వాఖ్యానించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల ఫలితాలపై త్వరలో నిర్ణయం: మంత్రి సురేష్

అమరావతి, జూలై 21, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీలో ఇంటర్ పరీక్షల ఫలితాలపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని మంత్రి ఆదిమూలపు సురేష్ తెలిపారు. ఫలితాల ప్రకటనపై ఇప్పటికే సీఎం జగన్‌కు ప్రతిపాదనలు పంపామని, త్వరలో నిర్ణయం ప్రకటిస్తామని చెప్పారు. టెన్త్ పరీక్షల ఫలితాలు ప్రకటించేందుకు చర్యలు చేపట్టామని మంత్రి సురేష్ తెలిపారు. కరోనా కారణంగా ఏపీలో టెన్త్, ఇంటర్ పరీక్షలు ఇప్పటికే రద్దయ్యాయి. ఫలితాల ప్రకటనపై విద్యార్థులంతా ఎదురు చూస్తున్నారు.

నా ఫోన్ కెమెరాకి ప్లాస్టర్ వేశాను, ఇక వేయాల్సింది కేంద్రానికే: మమత బెనర్జీ

కోల్‌కతా,జూలై 21, ప్రజాపాలన ప్రతినిధి: పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమత బెనర్జీ బుధవారం కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. పెగాసస్ స్పైవేర్‌తో అనేక మంది నేతలపై నిఘా పెట్టినట్లు వస్తున్న ఆరోపణలపై ఘాటుగా స్పందించారు. ఈ ఆరోపణలపై స్వీయ విచారణ జరపాలని సుప్రీంకోర్టును కోరారు. తాను నిఘా నుంచి తప్పించుకోవడం కోసం తన మొబైల్ ఫోన్ కెమెరాకు ప్లాస్టర్ వేసేశానని, ఇక కేంద్ర ప్రభుత్వానికి ప్లాస్టర్ వేయవలసి ఉందని చెప్పారు. అమరవీరుల సంస్మరణ దినం సందర్భంగా ఆమె వర్చువల్ పద్ధతిలో బుధవారం జరిగిన కార్యక్రమంలో ప్రసంగించారు. తన మొబైల్ ఫోన్ కెమెరాకు టేప్ అంటించి ఉండటాన్ని మమత బెనర్జీ చూపించారు. వీడియో అయినా, ఆడియో అయినా, అన్నిటినీ ట్యాప్ చేస్తున్నారని మండిపడ్డారు. (మిగతా 2లో..)

కేంద్రంతో కయ్యానికి రెడీ అవుతున్న జగన్..!!

(మొదటిపేజీ తరువాయి)

పైగా కొర్రీలు పెడుతుంది. పోలవరం ప్రాజెక్టు నిధుల విడుదల నుంచి రాష్ట్ర విభజన అంశాల వరకూ కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. దీనిని జగన్ సీరియస్ గా తీసుకున్నట్లు చెబుతున్నారు. ఈ రెండేళ్ల కాలంలో జగన్ దాదాపు 11 సార్లు ఢిల్లీ వెళ్లివచ్చారు. ఎన్నో వినతులు సమర్పించారు. అన్నింటికీ తన ముందు ఓకే అంటున్నా ఆ తర్వాత చర్యలు మాత్రం శూన్యం. జగన్ కు కూడా ఎన్నికల సమయం దగ్గరపడుతుంది. ప్రధానంగా మూడు రాజధానులను ఏర్పాటు చేయలేకపోయారు. కర్నూలు లో న్యాయరాజధాని ఏర్పాటు కోసం ఢిల్లీ చుట్టు ఎన్నిసార్లు తిరిగినా ప్రయోజనం లేదు. వచ్చే ఎన్నికలకు ప్రజల వద్దకు వెళ్లాలంటే ఎలా అని జగన్ సీనియర్ నేతల వద్ద అన్నట్లు సమాచారం. పైగా ఏపీ సెంటిమెంట్ విషయంలోనూ కేంద్రం పట్టువిడుపులగా ఉండటం లేదు. విశాఖ స్టీల్ ప్లాంట్ విషయంలో వెనక్కు తగ్గడం లేదు. చేసేది కేంద్ర ప్రభుత్వమే అయినా ఎంతో కొంత మూల్యాన్ని జగన్ కూడా చెల్లించుకోవాల్సి వస్తుంది. అదే భయం వైసీపీ నేతలను వెంటాడుతుంది. దీనికి తోడు జగన్ సఖ్యతగా ఉంటే కేసుల కోసమే నన్న ప్రచారం విపక్షాలు చేస్తున్నాయి. ఈ రెండేళ్లలో బీజేపీతో సఖ్యతగా ఉండి బావుకున్నదేమీ లేదు. చివరకు రఘురామ కృష్ణరాజు విషయంలోనూ తన వాదనను పట్టించుకోలేదన్న ఆగ్రహంతో జగన్ ఉన్నట్లు తెలిసింది. అందుకే కేంద్ర ప్రభుత్వంలో చేరమని ఇటీవల బీజేపీ వత్తిడి చేసినా జగన్ సున్నితంగా తిరస్కరించారంటారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను అడ్డంపెట్టి మోదీపై యుద్ధం ప్రకటించాలని వైసీపీ చీఫ్ జగన్ రెడీ అయినట్లు సమాచారం. తాను కేసులకోసం భయపడబోనని ఆయన నిరూపించుకోదలచుకున్నారు. అందుకే త్వరలోనే మోదీ, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జగన్ నోటి నుంచి ప్రకటనలు వెలువడే అవకాశముందని తెలుజగన్ అవసరం కేంద్రానికి ఉంది కాబట్టి వారు ఏమైనా తగ్గితే ఏపీ అభివృద్ధి సాధ్యపడుతుంది అన్న మరో ఆలోచన కూడా ఉందని అంటున్నారు. ఏది ఏమైనా ముసుగులు తొలగాయి. ఇక మోడీ పట్ల గట్టిగానే ఉండాలని వైసీపీ నిర్ణయించింది అన్నదే తాజా రాజకీయ కబురుగా ఉంది.

ప్రకాశం జిల్లా, పర్చూరు మండలం, చెరుకూరు గ్రామంలో ఏకలవ్య జయంతిఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు ఎం. మోహన్ కుమార్ ధర్మ , చెరుకూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీ సత్యనారాయణ, గ్రామ సర్పంచ్ పేరం సుబ్బారావు, ఏకలవ్య యూత్ గ్రామ నాయకులు, 13వ పంచాయతీ వార్డు నెంబరు దాసి నరసింహారావు తదితర నాయకులు ఏకలవ్యునికి పూలదండలు వేశారు.

అంతుచిక్కని శరద్ పవార్ ఆంతర్యం

శరద్ పవార్ కాకలు తీరిన రాజకీయ వేత్త. ఎప్పుడు ఏం చేస్తాడనేది ఎవరికీ అంతుచిక్కదు. అంతిమంగా తాను అనుకున్నది సాధిస్తుంటాడు. దాదాపు దేశంలోని అన్ని పార్టీలతోనూ ఆయనకు సన్నిహిత సంబంధాలున్నాయి. ఉత్తర ,దక్షిణ ధృవాలుగా భావించే బీజేపీ, కాంగ్రెసు పెద్దలతోనూ గట్టి బంధమే ఉంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్రమోడీని కలిసి సుదీర్ఘమంతనాలు జరిపారు. ప్రతిపక్షాలన్నీ కలిసి కట్టుగా బీజేపీకి ప్రత్యామ్నాయ ప్రయత్నాలు చేస్తున్న వేళ ఈ అకాల సమావేశం అందర్నీ ఆశ్చర్యచకితులను చేస్తోంది. ఇదేమంత పెద్ద అంశం కాదంటూ ఎన్సీపీ తోసిపుచ్చడానికి ప్రయత్నించింది. కానీ రాజకీయ పార్టీలు మాత్రం అనుమానాన్పదంగానే చూస్తున్నాయి. ప్రధాని, శరద్ పవార్ ల సమావేశంలో అంతర్గతంగా ఏం జరిగిందనే దానిపై వారిద్దరూ తప్ప మరొకరు చెప్పలేరు. ఆంతరంగికంగా ముఖాముఖి సాగిన సమావేశమది. అయితే సందర్భాన్ని బట్టి రకరకాల ఊహాగానాలు చెలరేగుతున్నాయి. శరద్ పవార్ రాజకీయ ఎత్తుగడలు తెలిసిన వారు దేనినీ కొట్టి పారేయడం లేదు. ఏదైనా జరగవచ్చనే చెబుతున్నారు. శరద్ పవార్ ఎత్తుగడలు రాజకీయ ప్రత్యర్థులకు చెమటలు పట్టిస్తాయి. మాయల మరాఠీ అనే పదం తెలుగులో ఎక్కువగా వాడుకలో ఉంది. అదే అర్థంలో తీసుకుంటే పవార్ ను రాజకీయ మరాఠీ గా చెప్పువచ్చు. మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే అధికారంలో ఉన్నప్పటికీ భాగస్వామ్య పక్షం తరఫున శరద్ పవార్ చక్రం తిప్పుతున్నారు. కీలక శాఖలన్నీ తన పార్టీ వరం చేసుకున్నారు. శివసేనలో అంతర్గతంగా ఎన్సీపీపై అసంతృప్తి నెలకొంది. కానీ అధికారం కోల్పోవడం ఇష్టం లేక సర్దుకుపోతున్నారు. శివసేన, బీజేపీల మధ్య విభేదాలు వచ్చినపుడు ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ ను శరద్ పవార్ స్వయంగా బీజేపీ చెంతకు పంపించారనే వాదన సైతం ఉంది. కానీ చాలా తెలివిగా తనకేం సంబంధం లేదన్నట్లుగా వ్యూహం నడిపారు. అయితే బీజేపీ రాష్ట్రంలో బలపడితే భవిష్యత్తులో ఎన్సీపీకి కూడా మనుగడ ఉండదని గ్రహించి మళ్లీ సంకీర్ణ సర్కారు ఏర్పాటుకు పావులు కదిపారు. శివసేన, కాంగ్రెసులతో జట్టుకట్టారు. అజిత్ పవార్ కు ఉపముఖ్యమంత్రి పదవి ఇప్పించారు. ఇవన్నీ శరద్ పవార్ ఆడే రాజకీయ చదరంగంలో ఎత్తుగడలే. సందర్భాన్ని బట్టి తగ్గడం, అవసరాన్ని బట్టి తిరుగుబాటు చేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. 1998లో సోనియాతో విభేదించి పార్టీ నుంచి బయటకు వచ్చి సొంత కుంపటి పెట్టుకున్నారు. మళ్లీ అదే కాంగ్రెసుతో సుదీర్ఘ రాజకీయ భాగస్వామ్యం నడుపుతున్నారు. ఎన్ని రకాలుగా పావులు కదుపుతున్నా పవార్ కు వ్యక్తిగత రాజకీయ ఆకాంక్ష మాత్రం నెరవేరడం లేదు. బీజేపీకి కూడా శరద్ పవార్ పొడ గిట్టని పార్టీ కాదు. చీటికీమాటికీ తోక జాడిస్తున్న శివసేనను దూరంగా పెట్టేందుకు ఎన్సీపీని అక్కున చేర్చుకోవాలని గతంలో ప్రయత్నించింది. అజిత్ పవార్ కమలం పార్టీ కౌగిట్లోకి వచ్చి చేరారు. అయితే శరద్ పవార్ తనకు రాజకీయంగా బీజేపీతో కలవడం వల్ల లాభం లేదనే అంచనాతో దూరం పాటిస్తూ వస్తున్నారు. బీజేపీతో గరిష్ట ప్రయోజనం వస్తుందని బావిస్తే కచ్చితంగా ఆయన కూడా చేతులు కలపడానికి సిద్ధమే. ప్రదానమంత్రి పదవి ఎలాగూ దక్కదు. కనీసం రాష్ట్రపతి పదవి అయినా ఆఫర్ చేస్తే సానుకూలంగా స్పందించాలనేది పవార్ యోచన. కానీ బీజేపీ అంత తెలివితక్కువగా వ్యవహరించదు. 2024 నాటికి పార్టీల బలాబలాలు ఎలా ఉంటాయో తెలియదు. ఏమాత్రం బీజేపీకి మెజార్టీ సంఖ్య తగ్గినా ఇతర పార్టీలను కలుపుకుని పోవాల్సి వస్తుంది. ఇటువంటి దశలో ప్రభుత్వ ఎంపికలో రాష్ట్రపతి కీలకం . ముందుగా ప్రభుత్వాన్ని ఎవరు ఏర్పాటు చేస్తే వారికే ఇతర పార్టీలతో బేరసారాలకు అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఆ అవకాశాన్ని రాష్ట్రపతి కల్పించాలి. అటువంటి కీలక సందర్భాన్ని శరద్ పవార్ వంటి రాజకీయ యోధుడి చేతిలో పెట్టడం సాహసోపేతమవుతుంది. అందువల్ల ఆ కోరిక నెరవేరే అవకాశాలు కూడా లేవు. ప్రధానమంత్రితో ప్రయివేటుగా మాట్టాడినా మహారాష్ట్రలోని తమ నాయకులకు ఎదురవుతున్న ఇబ్బందులపై ద్రుష్టి పెట్టి ఉంటారని భావించడానికి ఇదొక కారణం. శరద్ పవార్ కలయికకు ప్రధానమంత్రి కార్యాలయం అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. మహారాష్ట్రలో ఎన్సీపీ నాయకులు చాలామంది కేంద్ర దర్యాప్తు సంస్థల కేసులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా బ్యాంకింగ్ కుంభకోణాలు, సహకార చక్కెర కర్మాగారాలకు సంబంధించిన నిధుల అవకతవకల వంటివి వెంటాడుతున్నాయి. వీటి నుంచి తాత్కాలిక ఉపశమనం పొందేందుకు ప్రధానిని కలిశారని రాజకీయ వర్గాలు చెబుతున్నాయి. ప్రతిపక్షాలు ఇంతవరకూ పవార్ తమ కూటమిలో ఉన్నారంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నాయి. జాతీయ స్థాయిలో మోడీకి వ్యతిరేకంగా ఏర్పాటయ్యే ఫ్రంట్ లో ఆయన కీలక భాగస్వామి అవుతారని చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో పవార్ పరివారాన్ని కేంద్రం మరింతగా టార్గెట్ చేసే ప్రమాదం ఏర్పడింది. ఆ భయంతోనే తాను ప్రతిపక్ష కూటమికి మద్దతు ఇవ్వడం లేదనే సంకేతాలు పంపేందుకు ప్రధానితో భేటీని శరద్ పవార్ వినియోగించుకున్నట్లుగా భావించాలి. ప్రతిపక్ష శిబిరంలో అనైక్యత పెంచడానికి, అనుమానాలు రేకెత్తించడానికి ఈ సందర్భాన్ని బీజేపీ, ప్రధాని చక్కగా వాడుకున్నారు. రాజకీయ ఐక్యత, జాతీయ ప్రత్యామ్నాయం వంటి సైద్ధాంతిక అంశాల కంటే శరద్ పవార్ తన ప్రయోజనాలకే పెద్ద పీట వేసుకుంటారనేందుకు ఇదొక పెద్ద నిదర్శనం.

ప్రకాశం జిల్లా డి. సి. యం. సి. చైర్మన్ గా నూతనంగా నియమితులైన శ్రీమతి రావి పద్మావతి గారిని సన్మానిస్తున్న చెరుకూరు గ్రామ సర్పంచ్ పేరం సుబ్బారావు, దాసి నరసింహారావు మరియు గ్రామ నాయకులు.

విలీనమా.... మిత్రత్వమా

విజయవాడ, జూలై 21, ప్రజాపాలన ప్రతినిధి: లుగుదేశం పార్టీ అన్నది చరిత్రలో మిగిలిపోతుందా. ప్రజారాజ్యం బాటన నడచి అది కూడా మరో జాతీయ పార్టీ అయిన బీజేపీలో విలీనం అయిపోతుందా అంటే సమాధానం వెంటనే చెప్పడం కష్టమే. పరిస్థితులు చూస్తే మాత్రం అలాగే కనిపిస్తున్నాయి. బీజేపీ తెలివిగానే జనసేనను తన వెంట తెచ్చేసుకుంది. చంద్రబాబుని ఏపీ రాజకీయాల్లో ఒంటరిని చేసింది. పొత్తులు ఎత్తులు జాంతా నై అని కూడా ఖరాఖండీగా చెప్పేసింది. దాంతో మరో మూడేళ్ళలో వచ్చే ఎన్నికల్లో ఒంటరిగానే టీడీపీ పోటీ చేయాల్సిన అగత్యం ఏర్పడుతోంది. అదే కనుక జరిగితే ఆత్మహత్యా సదృశ్యమే అన్న సంగతి చంద్రబాబు కంటే తెలిసిన వారు ఎవరూ లేరు. ఇదే పాయింట్ ని పట్టుకుని వైసీపీ మంత్రి కొడాలి నాని చంద్రబాబుని టార్గెట్ చేశారు. ఏపీలో వైసీపీని ఒంటరిగా ఎదుర్కోలేని టీడీపీ బీజేపీతో విలీనం అవుతోందని ఆయన హాట్ కామెంట్స్ చేశారు. దీనికి సంబంధించిన పూర్తి సమాచారం తన వద్ద ఉందని బాంబు కూడా పేల్చారు. ఢిల్లీ స్థాయిలో ఏం జరుగుతోందో, ఎవరెవరి దగ్గర రాయబేరాలు సాగుతున్నాయో కూడా తనకు తెలుసు అంటూ ఆయన సంచలన వ్యాఖ్యలే చేశారు. అంతకంటే కూడా చంద్రబాబుకు వేరే ఆప్షన్ కూడా లేదంటూ ఎకసెక్కమాడారు కూడా. లోకేష్ ఎటూ పనికిరాడని, పొత్తుకు బీజేపీ జనసేన ఒప్పుకోవని అందుకే చంద్రబాబు ఇలా విలీనం బాట పట్టారని అంటున్నారుతెలుగుదేశం పార్టీ నాతోనే పుట్టింది, నాతోనే పోతుంది అని ఎన్టీయార్ ఆనాడు చెప్పారు. కానీ అల్లుడు చంద్రబాబు కావడంతో దాన్ని ఇంతకాలం దాకా నెట్టుకువచ్చారు. తనకు వారసుడు బాలయ్యే అని ఎన్టీయార్ అన్నా, మరో దశలో లక్ష్మీపార్వతి వైపు మొగ్గు చూపినా కూడా అన్న గారి వారసుడు చంద్రబాబే అని టీడీపీ రాజకీయ చరిత్ర నిరూపించింది. ఇక మామకు తానుంటే తనకు ఎవరున్నారని చంద్రబాబు ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే శూన్యమే కనిపిస్తోంది. దానికి కారణాలు చంద్రబాబు ఎవరినీ నమ్మకపోవడం, నందమూరి కుటుంబాన్ని పక్కన పెట్టడం వంటివెన్నో ఉన్నాయి. ఇక లోకేష్ కి అంత సత్తా లేదని బాబుకు ఎవరూ చెప్పాల్సిన అవసరం లేదు అన్నింటికీ మించి రాజకీయ చరమాంకంలో ఉన్నబాబుకు 2024 ఎన్నికలు అత్యంత కీలకం. అందుకే ఆయన ఆలోచనలు ఎలా అయినా సాగవచ్చు అన్న విశ్లేషణలు అయితే ఉన్నాయి. అప్పట్లో ఏపీకి చెందిన రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు ఒక మాట తరచూ అనేవారు. టీడీపీతో పొత్తు ప్రసక్తే లేదు. ఒకవేళ వారు తమతో కలసి రావాలి అనుకుంటే మాత్రం ఆ పార్టీని విలీనం చేయాల్సిందే అని కూడా గట్టిగా చెప్పేవారు. బహుశా బీజేపీ పెద్దల మదిలో ఉన్న మాటనే ఆయన అలా పలికి ఉండవచ్చు అంటున్నారు. ఇంకో వైపు ఈ విలీనం వల్ల టీడీపీకి లాభం ఏంటి అంటే అధికారం కొంతకాలమైనా చేతిలో ఉంటుంది. చంద్రబాబు మీద కేసులు లాంటి భయాలు అసలు ఉండవు. జీవితంలో ఒకసారి అయినా లోకేష్ ని సీఎంగా చూసుకునే వీలు కూడా కలగవచ్చు. బీజేపీకి కూడా ఇది లాభదాయకమే అంటున్నారు. ఒకవేళ టీడీపీ కాదన్నా 2024 తరువాత మళ్ళీ ఓటమి ఎదురైతే ఆ పార్టీ ఉంటుందో ఉండదో కాబట్టి విలీనమే బెటర్ అన్న మాట అయితే ఉంది అంటున్నారు. మరి ఈ సీక్రెట్ ని కొడాలి నాని ఎలా లాగారో కానీ ఇది నిజమైన వార్త అయితే మాత్రం టీడీపీ చరిత్ర పుటలలోనే ఇక చూసుకోవాలేమో.

నా ఫోన్ కెమెరాకి ప్లాస్టర్ వేశాను, ఇక వేయాల్సింది కేంద్రానికే: మమత బెనర్జీ

(మొదటిపేజీ తరువాయి)

పెగాసస్ చాలా ప్రమాదకారి అని, వాళ్ళు (బీజేపీ) జనాన్ని వేధిస్తున్నారని చెప్పారు. తాను ఢిల్లీ, ఒడిశా ముఖ్యమంత్రులతో మాట్లాడలేకపోతున్నానన్నారు. కొన్నిసార్లు తాను ఎవరితోనూ మాట్లాడలేకపోతున్నానని తెలిపారు. దేశాన్ని నిఘా రాజ్యంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో స్పైగిరి జరుగుతోందని, మంత్రులు, జడ్జిల ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారన్నారు. ఎన్నికల ప్రక్రియ, న్యాయ వ్యవస్థ, మంత్రులు, మీడియా హౌస్‌లను పెగాసస్ ఆక్రమించుకుందన్నారు. ప్రజాస్వామ్యానికి బదులుగా నిఘా రాజ్యంగా మార్చాలనుకుంటున్నారన్నారు. పశ్చిమ బెంగాల్‌తోపాటు దేశ ప్రజలను అభినందిస్తున్నానని చెప్పారు. ధన బలం, కండ బలం, మాఫియా, అన్ని రకాల వ్యవస్థలతో పోరాడామని చెప్పారు. అన్ని విధాలుగా ఎదురైన ఇబ్బందులను అధిగమించామన్నారు. రాష్ట్ర ప్రజలు తమకు ఓటు వేశారని, అందుకే తాము గెలిచామని తెలిపారు. దేశ, ప్రపంచ ప్రజల ఆశీర్వాదాలు తమకు అందాయని తెలిపారు. తాను తన మొబైల్ ఫోన్ కెమెరాకు ప్లాస్టర్ వేశానని, ఇక కేంద్ర ప్రభుత్వానికి ప్లాస్టర్ వేయాలని, లేనిపక్షంలో దేశం నాశనమవుతుందని హెచ్చరించారు. సమాఖ్య నిర్మాణాన్ని బీజేపీ అణగదొక్కిందన్నారు. ఓ ఇంటర్నేషనల్ మీడియా కన్సార్షియం ఆదివారం సంచలన విషయాలను వెలుగులోకి తెచ్చింది. పెగాసస్ స్పైవేర్ ద్వారా హ్యాకింగ్ చేయడం కోసం భారత దేశంలోని 300 మొబైల్ ఫోన్ నంబర్లను లక్ష్యంగా చేసుకుని ఉండవచ్చునని తెలిపింది. ఇద్దరు మంత్రులు, దాదాపు 40 మంది పాత్రికేయులు, ముగ్గురు ప్రతిపక్ష నేతలు, ఓ సిటింగ్ జడ్జి, అనేక మంది వ్యాపారవేత్తల ఫోన్ నంబర్లు ఈ టార్గెట్‌లో ఉన్నట్లు వెల్లడించింది. ఈ ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తోసిపుచ్చింది. నిర్దిష్టంగా వ్యక్తులపై నిఘా పెట్టలేదని వివరించింది. ఈ ఆరోపణలకు ఆధారాలు లేవని తెలిపింది.

జల ఉద్యమానికి సన్నద్ధం కావాలి!

'బేసిన్‌లు లేవు... బేషజాలు లేవు..' అని ఆంధ్రప్రదేశ్ పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రకటన రాజనీతిజ్ఞతతో ఉన్నదని అనుకున్నాం. ఇద్దరు ముఖ్యమంత్రులు సఖ్యతగా తెలుగు రాష్ట్రాల క్షామపీడిత ప్రాంతాలకు కృష్ణా జలాలను సహేతుంగా వాడుకుంటారని భావించాం. శాసనసభలో కూడా కెసిఆర్ కృష్ణా, గోదావరి జలాలను రెండు రాష్ట్రాలు ఎలా వాడుకోనున్నాయో సుదీర్ఘంగా వివరించారు. కాని ఆచరణలోకి వచ్చేసరికి సమస్య పరిష్కారం కన్నా ఇద్దరు ముఖ్యమంత్రులు రాజకీయాలే ముఖ్యమనే సంకుచిత ధోరణితో వ్యవహరించారు. ?కేవలం ఇద్దరు ముఖ్యమంత్రులు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు ఇట్టే పరిష్కారమయ్యేవి. కాని, కృత్రిమంగా జల జగడాన్ని సృష్టించారు. అవకాశం కోసం ఎదురు చూస్తున్న కేంద్ర ప్రభుత్వం తెలుగు రాష్ట్రాల నీటి పంచాయతీని ఆసరా చేసుకొని ఇరు రాష్ట్రాలపై పెత్తనాన్ని లాగేసుకుంది. ఇప్పటికే జిఎస్‌టి పేరుతో రాష్ట్రాల చేతుల నుండి ఆర్థిక స్వేచ్ఛను, వ్యవసాయ రంగ పరిధిని, తాజాగా సహకార వ్యవస్థను లాగేసుకున్న కేంద్రం ఇప్పుడు తెలంగాణ, ఏపీకి సంబంధించి గోదావరి, కృష్ణా నదుల యాజమాన్య బోర్డుల పరిధులను ప్రకటించింది. దీని ద్వారా, దేశంలో ఎక్కడా లేని విధంగా, నీటినీ విద్యుత్తును తన ఆధిపత్యంలోకి తీసుకున్నది. ఇది పూర్తిగా సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమైనది. ంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలోని 8వ షెడ్యూల్లో పేర్కొన్న అంశా లను పరిష్కరించడానికి ఏడేళ్ళ గడువు కావలసివచ్చిందా? తెలంగాణలో ఒక్క ప్రాజెక్టుకు కూడా జాతీయ హోదా ఇవ్వలేదు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం రాజకీయ దృష్టితో పనిచేస్తూ చాలా అన్యాయం చేస్తున్నది. కాళేశ్వరం అనుబంధ ప్రాజెక్టులన్నీ కేంద్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయని, తెలంగాణలోని 19, ఆంధ్రప్రదేశ్‌లోని 15, ఉమ్మడి రాష్ట్రాల 13 ప్రాజెక్టులు బోర్డు పరిధిలో నిర్వహించబడతాయని ప్రకటించడం దుర్మార్గం. అంతేగాక మైనర్ ప్రాజెక్టుల నిర్వహణకు హక్కు ఉంటుందని సెలవివ్వడమంటే రాష్ట్రాల అస్తిత్వానికి గొడ్డలిపెట్టే. రాష్ట్రాలు ఉత్సవ విగ్రహాలుగా మారే ప్రమాదం ఏర్పడింది. విద్యుత్ ఉత్పత్తిని పంపిణీ బోర్డు పరిధిలో ఉంచడమంటే తెలంగాణ రాష్ట్ర ఉనికికే ప్రమాదం ఏర్పడనున్నది. కేవలం, మైనర్ ప్రాజెక్టులు మాత్రమే రాష్ట్రాల నియంత్రణలో ఉండే పరిస్థితి ఏర్పరచడమంటే పెద్దచేప చిన్నచేపను మింగినట్లే. కేంద్రానికి రాష్ట్రాల విభజన చట్టం ఏడు సంవత్సరాల తర్వాత గుర్తుకు రావడం దుర్మార్గం. ఈ నిర్ణయంతో దక్షిణ తెలంగాణలో పెండింగులో, నిర్మాణ, ప్రతిపాదన దశల్లో ఉన్న ప్రాజెక్టులన్నీ ప్రమాదంలో పడ్డాయి. కృష్ణా, గోదావరి నదుల యాజమాన్యాల బోర్డులకు ప్రాజెక్టులపై ఇచ్చిన అధికారాలను కేంద్రం ఉపసంహరించుకునేలా చేసేందుకు ప్రస్తుతం తెలంగాణ ముందు రెండు మార్గాలు ఉన్నాయి. ఒకటి న్యాయ పోరాటం, రెండవది రాజకీయ పోరాటం. న్యాయ పోరాటం సుదీర్ఘంగా సాగుతోంది. అయితే న్యాయ, రాజకీయ పోరాటాలను సమన్వయపరుచుకుంటూ కొనసాగించాల్సిన తరుణం ఆసన్నమైంది. తెలంగాణ ఉద్యమం సందర్భంగా ఒకే గొంతుకగా ఆకాంక్షలను ఎలా వ్యక్తపరిచారో అదే రీతిగా ఒకే గొంతుగా కేంద్రం వేసిన బోర్డుల తీరును, తెలంగాణకు కృష్ణా జలాలలో జరుగుతున్న అన్యాయాన్ని నిలదీయాలి.

రోడ్డుపై ప్రయాణం...నరకం

విశాఖపట్టణం, జూలై 21,:అసలే నగరానికి ఆనుకొని వెళ్తున్న జాతీయరహదారి అది. నిత్యం వాహనదారులు, పాదచారులతో అతి రద్దీగా ఉండే కూడలి కూడా. రహదారికి ఆనుకొని ఉన్న కొండవాలు ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి ఒక భవనం కూలేందుకు సిద్ధంగా ఉంది. జాతీయరహదారి గుండా పోయే వాహనదారులు, ప్రయాణికులు అందరి కళ్ళు ఆభవనంపైనే ఉంటున్నాయి. ఇదీ జాతీయరహదారి హనుమంతువాక కూడలి సమీపంలో గల కొండవాలు ప్రాంతంలో కూలేందుకు సిద్ధంగా ఉన్న భవనం పరిస్థితి. హనుమంతువాక సమీపంలో గల కొండవాలు ప్రాంతం అంచులో కొండచరియలు పడేవి. కొండవాలు ప్రాంతంలో ఉన్న నివాసాలు ప్రమాదకరంగా మారడంతో జివిఎంసి వాటికి రక్షణగా రిటర్నింగ్ వాలు కట్టేందుకు పనులు ప్రారంభించారు. నాలుగు నెలల ముందు మొదటి విడత పనులు సంపూర్తిగా ముగించింది. రెండో విడత పనులను కొద్ది రోజుల క్రితం ప్రారంభించింది. మొదట్లోనే కొండ అంచున ఉన్న నివాసాల్లో ఉండే వారిని ఖాళీ చేయించారు. రెండోవిడత పనుల్లో భాగంగా ఒక భవనాన్ని తొలిగించేందుకు జివిఎంసి అధికారులు నానా తంటాలు పడుతున్నారు. ముందుగా భవనం శ్లాబ్‌ను తొలిగించేందుకు ప్రయత్నం చేశారు. కూలీలు దీనిని తొలిగించేందుకు ముందుకు రాకపోవడంతో దానిని విరమించుకున్నారు. ప్రస్తుతం కింది నుండే తొలిగించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇళ్ళు జారిపడినా జాతీయరహదారి మీదకు రాకుండా పెద్ద సిమ్మెంటు దిమ్మలు తెచ్చి రోడ్డు అంచున ఉంచారు. కింది నుండి మట్టిని తొలిగించే క్రమంలో తొలిగించే క్రేన్‌పై పడుతుందోనని భయపడుతున్నారు. ఈ పనులు రాత్రిపూట సాగిస్తున్నారు. ఏదేమైనా ఈ భవనం తొలిగించేందుకు జివిఎంసి అధికారులకు, ఇంజినీర్లకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. ఇప్పటికైనా అధికారులు, సిబ్బంది ఎటువంటి ప్రమాదం జరగకుండా మరిన్ని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంటున్నారు.

నిరాశతో ముగిసిన మామిడి సీజన్

తిరుపతి, జూలై 21, :చిత్తూరు జిల్లాలో మామిడి రైతు పరిస్థితి రెంటికీ చెడ్డ రేవడిలా తయారయ్యింది. పంటను కోసి అమ్ముకుందామంటే గిట్టుబాటు ధర రాదనే ఆందోళన. కోయకుండా వదిలేద్దామంటే పెట్టుబడి దక్కదనే భయం. ఈ సందిగ్ధం ఈ ఏడాది మామిడి రైతును సీజన్ ఆద్యంతం వెంటాడుతూనే ఉంది. ఇప్పటికీ 90 వేల టన్నుల పంట చెట్ల మీదే వుందని అంచనా. మామిడి కాయలను పల్ప్ ఫ్యాక్టరీలకు అమ్ముకోవాలని ప్రభుత్వం చెవుతోంది. తెలుగుదేశం నాయకులు తమ వారినే ముందుగా పిలిచి కొనుగోలు చేయాలని పల్ప్ ఫ్యాక్టరీల వారికి సిఫార్సు చేస్తోంది. సామాన్య రైతులను మాత్రం వారాల తరబడి వాహనాలను నిలబెట్టేయడంతో ఆరు బయటే మగ్గిపోయి కుళ్లిపోతున్నాయి. ఈ దశలో ఆ పంట తమకొద్దంటూ ఫ్యాక్టరీ యాజమాన్యాలు తిప్పి పంపేస్తున్నాయి. జిల్లాలోని రైతులు మామిడి వైపు మొగ్గు చూపారు. పంట బాగా వస్తే గిట్టుబాటు ధర వస్తుందని ఆశపడ్డారు. జిల్లాలో 96వేల హెక్టార్లలో మామిడి సాగవుతోంది. తోతాపురి అత్యధికంగా 53శాతం, బేనీషా 25శాతం, నీలమ, మల్లిక, సింధూరా, కాలేపాడు, రుమాని రకాలు 22 శాతం పంట వేశారు. గతేడాదికన్నా ఈ ఏడాది సీజన్ ఆలస్యంగా ప్రారంభమైనా దిగుబడి, నాణ్యత బాగానే వున్నా రైతుకు మాత్రం నిరాశే మిగులుతోంది. ఈ ఏడాది మామిడికి గిట్టుబాటు ధర లేకపోవడంతో రైతులు రోడ్డెక్కారు. ప్రభుత్వం కిలో తోతాపురికి మద్దతు ధర రూ.7.50 ప్రకటించింది. గ్రామస్థాయి అధికారులు జారీ చేసే పర్మిట్లతో రైతులు గుజ్జు పరిశ్రమలకు మామిడిని తరలిస్తున్నారు. అయితే జిల్లాలో 56 గుజ్జు పరిశ్రమలు ప్రైవేట్‌వి ఉన్నా, వాటిలో కేవలం సగం మాత్రమే పనిచేస్తున్నాయి. ఈ పరిశ్రమలు సైతం రోజుకు 6-7 టన్నుల మామిడిని మాత్రమే ప్రాసెసింగ్ సామర్థ్యం కలిగి ఉన్నాయి. దీంతో కాయలు కొనుగోలు చేయలేమని కొన్ని పల్ప్ ఫ్యాక్టరీల యాజమాన్యాలు బోర్డులు పెట్టేస్తున్నాయి. మరికొన్ని ఫ్యాక్టరీలు తెలుగుదేశం పార్టీ నాయకులు సిఫార్సు చేసిన వారి నుంచి కొనుగోలు చేస్తూ.. సామాన్య రైతులను రోడ్ల మీదే ఉంచేస్తున్నారు. దీంతో వాహనాల్లోనే పండ్లు కుళ్లిపోతున్నాయి. ఆ తరువాత ఆ పండ్లు తమకు పనికి రావని కొనుగోలు చేయబోమని తిప్పి పంపేస్తున్నారు. బంగారుపాళ్యం, తవణంపల్లి, ఐరాల, పూతలపట్టు, పులిచెర్ల, సదుం, సోమల మండలాల్లో ఎక్కువగానూ, మిగిలిన మండలాల్లో తక్కువగానూ తోటల్లోనే కాయలు ఇప్పటికీ దర్శనమిస్తున్నాయి. దాదాపు 90 వేల టన్నుల పంట చెట్లలోనే మాగిపోతోంది. పూర్తిస్థాయిలో గుజ్జు పరిశ్రమలు ఈ మామిడిని కొనుగోలుచేస్తేనే మామిడి రైతుకు కొంతైనా ఊరట లభిస్తుంది. పరిశ్రమల శాఖ మంత్రి జిల్లాలో ఉన్నా ఒక్క పల్ప్ ఫ్యాక్టరీ కూడా ప్రభుత్వం తరపున లేదు. మామిడి పంటను వేసుకోవాలని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం మార్కెటింగ్ చూపించకపోవడం రైతులకు శరాఘాతంగా మారింది. ప్రభుత్వ పరిశ్రమలు లేకపోవడంతో ప్రయివేట్ ఫ్యాక్టరీలు సిండికేట్‌గా ధరను శాసిస్తున్నాయి. కేజీ మామిడి పండ్లను రెండు రూపాయలకూ కొనే పరిస్థితి లేదు. కార్పొరేట్ కంపెనీలు ఈ రంగంలో ఉండడంతో దోపిడీకి హద్దూపద్దూ లేకుండా పోయింది.

తిరుమలలో ఆకేషియా చెట్ల తొలగింపు

తిరుమల, జూలై 21,:కలియుగ వైకుంఠం తిరుమల?ఇక్కడ కొలువైన శ్రీనివాసుని దర్శించుకునేందుకు సుదూర ప్రాంతాలకు చెందిన భక్తులు నిత్యం వస్తుంటారు. దేవుని దర్శనంతోపాటు, ఇట్టే కట్టిపడేసే ప్రకృతి రమణీయమైన దృశ్యాలు తిరుమల గిరుల సొంతం. టిటిడి పరిధిలోని శేషాచల అడవుల్లో కొండలవాలుగా పరచకుని ఉన్న పచ్చదనం, అహ్లాదకరమైన వాతావరణం మధురానుభూతిని మిగులుస్తుంది.శేషాచలం అడువులకు సంబంధించి టిటిడి పరిధిలో 3వేల హెక్టార్ల విస్తీర్ణం ఉంది. ఇందులో అనేక రకాల మొక్కలు ఉన్నాయి. అయితే మొక్కల పెంపక విధానాల్లో తిరుమల తిరుపతి దేవస్థానం ఇటీవలి కాలంలో అనేక మార్పులు తీసుకువస్తుంది.ఈక్రమంలోనే టిటీడీ పరిధిలోని 2వేల ఎకరాలలో విస్తరించి ఉన్న అకేషియా చెట్లును తొలగించాలని నిర్ణయించారు. తుమ్మ జాతికి చెందిన ఈమొక్క కారణంగా భూసాంద్రత దెబ్బతింటున్నట్లు స్టేట్ బయోడైవర్సిటీ బోర్డు తన పరిశీలన ద్వారా నిర్ధారించింది. భూమిలో ఆమ్లాల శాతం ఈ మొక్కల కారణంగా పెరుగుతున్నట్లు గుర్తించారు. ఈ విషయాన్ని టిటిడి దృష్టికి తీసుకువెళ్లారు.తిరుమల గిరులపై పసుపచ్చని వర్ణపు పూలతో చూడటానికి ఆకర్షణగా ఉండే ఈ అకేషియా తుమ్మ చెట్లను విడతల వారిగా తొలగించి వాటి స్థానంలో జీవ వైవిధ్యానికి నష్టం కలిగించని మొక్కలను నాటాలన్న ప్రణాళికలను టిటిడి రూపొందించింది. పదేళ్ళలోపు ఈ ప్రక్రియను పూర్తి చేయనున్నారు. తొలగించనున్న అకేషియా చెట్ల స్థానంలో స్వామి కైంకర్యాలకు ఉపయోగించేందుకు వీలుగా శ్రీగంధంతో పాటు ఇతర చెట్లను నాటనున్నారు. ఇప్పటికే 10 రకాలకు పైగా మొక్కలను ఎంపిక చేసి ఉంచారు.

26 తీర్పుపై ఉత్కంఠ

విజయవాడ, జూలై 21, :ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ బెయిల్ రద్దవుతుందన్న వదంతులు ఎక్కువగా విన్పిస్తున్నాయి. ప్రధానంగా వైసీపీ వ్యతిరేక మీడియా ఈ ప్రచారాన్ని ఎక్కువగా చేస్తుంది. ఈ నెల 26వ తేదీన జగన్ బెయిల్ రద్దు పిటీషన్ పై సీబీఐ విచారణ జరపనుంది. ఆరోజే తీర్పు వెలువడే అవకాశముందని న్యాయనిపుణులు చెబుతున్నారు. దీంతో ఇప్పుడు జగన్ బెయిల్ రద్దుపై ఇటు వైసీపీలోనూ, అటు టీడీపీలోనూ ఉత్కంఠ నెలకొందనే చెప్పాలి.జగన్ బెయిల్ ను రద్దు చేయాలంటూ వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణరాజు సీబీఐ కోర్టులో పిటీషన్ వేసిన సంగతి తెలిసిందే. బెయిల్ షరతులను జగన్ ఉల్లంఘిస్తున్నారని రాజుగారి తరుపున న్యాయవాదులు వాదించారు. తాను ఈ పిటీషన్ వేసినందుకే తనపై దేశ ద్రోహం కేసు కూడా పెట్టారంటూ ఆయన తరుపున న్యాయవాదులు సీబీఐ కోర్టుకు విన్నవించారు. దీనిపై జగన్ తరుపున న్యాయవాదులు తమ వాదనను లిఖితపూర్వకంగా అందచేశారు.సీబీఐ తరుపున వాదనలను మాత్రం ఇంకా న్యాయస్థానానికి చేరలేదు. ఈ నెల 26వ తేదీలోపు లిఖితపూర్వకంగా వాదనలను తెలియజేయాలని సీబీఐ న్యాయస్థానం ఆదేశించింది. రఘురామ కృష్ణరాజు చెబుతున్న దాని ప్రకారం ఈ నెల 26వ తేదీన ఈ కేసు తేలిపోతుందని, తనకు న్యాయం జరుగుతుందని గట్టిగా అంటున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వంతో జగన్ కయ్యానికి కాలు దువ్వుతున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు భంగం కలిగించేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని జగన్ పార్టీ బహిరంగంగానే ఆరోపిస్తుంది.బెయిల్ రద్దు అంశం సమీపిస్తున్న సమయంలో జగన్ దూకుడు పెంచింది కట్టడి చేయడం కోసమేనన్న విమర్శలు కూడా విన్పిస్తున్నాయి. వైసీపీ అవసరం రాజ్యసభలో బీజేపీకి ఉంది. ఈ సమయంలో గట్టిగా నొక్కితే తప్ప తమకు ప్రయోజనం ఉండదని జగన్ ఈ స్టాండ్ తీసుకున్నారని కూడా అంటున్నారు. జగన్ బెయిల్ రద్దవుతుందని ప్రచారం బాగా జరుగుతున్న సమయంలో ఢిల్లీలో జరుగుతున్న పరిణామాలు ఎటు వైపునకు తిరుగుతాయన్నది వేచి చూడాల్సి ఉంది.

PAY BACK TO SOCIETY
SNEHA CLUB

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్
కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

SNEHA MACS

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం
కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల
కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

Term	General	Senior Citizens
180 Days - 1 Year	7%	7.5%
1 Year - 2 Years	8%	8.5%
2 Years - 3 Years	9%	9.5%
3 Years - 5 Years	10%	10.5%
Above 5 Years	11%	11.5%
Savings Bank A/c	5%	5%
Recurring Deposit	6%	6.5%

J.B. RAJU, IIS, vrs
Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao
DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob

Dr. N. Venkateswarlu
Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao
Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046
7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 22, జులై 2021

పెగాసస్ పొగమంచులో మోదీ సర్కార్

కేంద్రంలో మోదీ ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కేంద్రమంత్రి ప్రకాశ్ జవదేకర్ ఒక విమానాశ్రయంలో ఉండగా, ఆయనకు ఒక ఫోన్ వచ్చింది. ఆ ఫోన్ కాల్ ప్రధానమంత్రి నరేంద్రమోదీది. 'ప్రకాశ్, మీరు టీషర్ట్‌లో ఉన్నారేమిటి? ఒక కేంద్రమంత్రిగా మీరు టీషర్ట్ ధరించి వెళ్లడం సరైనదా?' అని ప్రధాని ప్రశ్నించారని, వెంటనే ప్రకాశ్ జవదేకర్ తన ఇంటికి తిరిగి వెళ్లి దుస్తులు మార్చుకుని వచ్చారని అప్పట్లో బాగా ప్రచారం జరిగింది. జవదేకర్‌కు ప్రధాని సరైన సలహాయే ఇచ్చారని అందరూ అనుకోవడంతో ఆ ప్రచారం సద్దుమణిగింది. మోదీ దగ్గర అందరి జాతకాలుంటాయి, ముఖ్యమంత్రులు, కేంద్రమంత్రులు, ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులకు సంబంధించి కీలక సమాచారానికి సంబంధించి ఫైళ్లు ఉంటాయి.. అని ప్రచారం జరిగినప్పుడు ఇదంతా ఊహాగానాలేనని చాలామంది కొట్టిపారేశారు. 2015లో తమ ముఖ్యమంత్రి ఫోన్‌ను మరో ముఖ్యమంత్రి ట్యాప్ చేయించారని ఒక రాష్ట్ర డీజీపీ, చీఫ్ సెక్రటరీ ఢిల్లీ వెళ్లి ఫిర్యాదు చేసినప్పుడు అసలు ఫోన్ ట్యాపింగ్‌కు ఆస్కారమే లేదని అప్పటి టెలికం జాయింట్ సెక్రటరీ రాకేశ్ గర్గ్ కొట్టి పారేశారు. 'అసలు ఫోన్ ట్యాపింగ్‌పై రాద్ధాంతం చేయకండి. కేసులు పెట్టవద్దని మీ ముఖ్యమంత్రికి చెప్పండి..' అని కేంద్ర హోం సెక్రటరీ స్వయంగా ఆ రాష్ట్ర చీఫ్ సెక్రటరీకి ఫోన్ చేసి చెప్పారు. నిజానికి అప్పటికే దేశంలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించి ఎన్నో ఘటనలు వెలుగులోకి వచ్చాయి, కాంగ్రెస్ హయాంలో నీరా రాడియా అనే పేరు మోసిన పీఆర్వో పలువురు వ్యాపారవేత్తలు, రాజకీయనాయకులు, జర్నలిస్టులతో జరిపిన సంభాషణల రికార్డులు బయటపడ్డాయి. మన్మోహన్‌సింగ్ మంత్రివర్గ విస్తరణలో ఎవరికి ఏ మంత్రిత్వ శాఖ ఇప్పించాలన్న దానిపై కూడా నీరా రాడియా చర్చలు జరిపారు. సమాజ్‌వాదీ పార్టీ నేత అమర్‌సింగ్ ఒక సినిమా తారతో జరిపిన రసవత్తరమైన సంభాషణ కూడా రికార్డులకు ఎక్కింది. గుజరాత్‌లో మోదీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే 'స్నూప్ గేట్'పేరిట ఫోన్ల ట్యాపింగ్ జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి. ఎస్సార్ గ్రూప్ కూడా కొందరు వివిఐపిల ఫోన్లను ట్యాప్ చేయించినట్లు ఆరోపణలు వచ్చాయి. కాని ఇప్పుడు వినిపిస్తున్న ట్యాపింగ్ ఉదంతాలను గతంలో జరిగిన ట్యాపింగ్‌లతో పోలిస్తే దిగ్భ్రాంతి కలుగుతుంది. భారతదేశంలో నిఘా ఇంత తీవ్రంగా విశ్వరూపం దాలుస్తుందని ఎవరూ ఊహించలేదు. మనం నడుస్తుంటే, మాట్లాడుతుంటే, నిద్రిస్తుంటే, ఆఖరుకు ఊపిరి పీలుస్తుంటే కూడా ఎవరో మనను గమనిస్తున్నారని, మన మాటలు రికార్డు చేస్తున్నారని తెలిస్తే మనకు ఎలా ఉంటుంది? మనకంటూ ఒక వ్యక్తిగత జీవితం లేకపోతే, మనం ఎవరితోనైనా స్వేచ్ఛగా సంభాషించకపోతే, మన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో కూడా హాయిగా మాట్లాడడానికి వెనుకాడవలసి వస్తే ఆ బతుకుకు అర్థం ఏమి ఉంటుంది? మన చేతిలో ఉన్న ఫోనే మనపై ఒక మారణాయుధంగా విరుచుకుపడితే మనం ఏమి చేయగలం? అసలు మనం ఒక ప్రజాస్వామిక సమాజంలో ఉన్నామా? లేక నిత్యం నిఘా కళ్ల చూపుల మధ్య ఆలోచనలను కూడా స్వేచ్ఛగా చేయలేని స్థితిలో ఉన్నామా? ఉగ్రవాదుల, నేరస్థుల ఆచూకీని, రహస్యాలను కనిపెట్టేందుకు ఒక ఇజ్రాయిల్ సంస్థ రూపొందించిన మిలటరీ గ్రేడ్ స్పైవేర్‌ను భారత దేశంలో న్యాయమూర్తులు, ముఖ్యమంత్రులు, రాజకీయనాయకులు, వ్యాపార వేత్తలు, అధికారులు, జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలు, రచయితలు, మేధావులు, వారి కుటుంబ సభ్యులపై నిఘా విధించేందుకు ప్రయోగించారని వార్తలు వచ్చినప్పుడు గగుర్పాటు కలుగక మానదు. ఒక మంత్రి, ఆయన సన్నిహిత సహచరులు, ప్రైవేట్ సెక్రటరీలు, ఆఖరుకు అతడి వంటవాడు, తోటమాలి ఫోన్లను కూడా ఈ నిఘా వదిలిపెట్టలేదు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా పనిచేసిన ఒక పెద్ద మనిషిపై లైంగిక ఆరోపణలు చేసిన ఒక మహిళ, ఆమె కుటుంబ సభ్యులకు చెందిన 11 ఫోన్లపై నిఘా పెట్టవలసిన అవసరం ఎవరికి ఉంటుంది? దాని వల్ల ఆ నిఘా ఉంచిన వారికి ఏమి ప్రయోజనాలు కలిగాయి? తాను ఒక కేంద్రమంత్రిని కలిసినప్పుడు ఆయన ఈ నిఘా పట్ల భయకంపితుడై కనిపించారని, తమ ఇద్దరి ఫోన్లను స్విచ్ ఆఫ్ చేయించి వేరే గదిలో ఉంచేలా చేశారని, ఆ గదిలో సంగీతం పెట్టమని కోరారని సీనియర్ జర్నలిస్టు సిద్ధార్థ వరదరాజన్ చెప్పిందే నిజమైతే ఈ దేశంలో అనేకమంది తమ చేతిలో ఫోన్లనే అనుమానించే పరిస్థితి తలెత్తిందని అనుకోవాలి. 'అక్కడ అబద్ధాలు సత్యాలుగా ధ్వనిస్తాయి. హత్యలు గౌరవంగా కనిపిస్తాయి. పైకి దృఢంగా కనిపించేదాని వెనుక కేవలం గాలి తప్ప మరేదీ ఉండదు..' అని ప్రముఖ ఆంగ్ల రచయిత జార్జి ఆర్వెల్ ఆధునిక రాజకీయ పరిభాష గురించి చేసిన ఒక రచనలో అన్నారు. ఒక ప్రజాస్వామ్య, స్వేచ్ఛాయుత సమాజాన్ని విధ్వంసం చేసేందుకు జరిగే నిరంకుశ పద్ధతులు ఎలా ఉంటాయో ఆయన తన పలు రచనల్లో అభివర్ణించారు. బూటకపు ప్రచారం, నిఘా, తప్పుడు సమాచారం, రెండు నాలుకల ధోరణి, చరిత్రను వక్రీకరించడం, మనిషి గత ఉనికినే మార్చివేయడం ద్వారా ఆధునిక నియంతృత్వ ప్రభుత్వాలు సమాజంపై పట్టు సాధించేందుకు చేసే ప్రయత్నాలను ఆయన వివరించారు. ఇజ్రాయిల్ స్పైవేర్ పెగాసస్ ద్వారా భారత దేశంలో జర్నలిస్టులు, మానవ హక్కుల కార్యకర్తలతో పాటు అనేకమంది ఫోన్లపై నిఘా వేశారని ఆరోపణలు వచ్చినప్పుడు డేటా పరిరక్షణపై నిపుణుల కమిటీకి చైర్మన్‌గా ఉన్న జస్టిస్ బి.ఎన్ శ్రీకృష్ణ కూడా దేశం ఆర్వేలియన్ సమాజంగా మారుతున్నదేమోనని భయం కలుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. చట్టపరమైన అనుమతులు లేకుండా ప్రజలపై నిఘా వేసేందుకు ప్రభుత్వం పెగాసస్ వంటి స్పైవేర్‌ను ఉపయోగిస్తే అది రాజ్యాంగ వ్యతిరేకమని, దాన్ని న్యాయస్థానంలో సవాలు చేయవచ్చునని ఆయన చెప్పారు. నిజానికి తాను ముసాయిదా బిల్లులో సూచించిన అంశాలకు భిన్నంగా డేటా పరిరక్షణ బిల్లు పరిధి నుంచి తన సంస్థలకు వేటికైనా మినహాయింపు నిచ్చి నిఘా విధించే అధికారం కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించినప్పుడే జస్టిస్ శ్రీకృష్ణ తీవ్ర అభ్యంతరం తెలిపారు. డేటా పరిరక్షణ అథారిటీపై ప్రభుత్వానికి పట్టు ఉండకూడదని, అది స్వతంత్ర రాజ్యాంగ సంస్థ కావాలని ఆయన వాదించారు. ఇప్పుడు పార్లమెంట్‌లో డేటా పరిరక్షణ బిల్లు ఏ రూపంలో రానుందో, ఏ కోరలతో ప్రత్యక్షమవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఇజ్రాయిల్ సంస్థ ఎన్ఎస్ఓ సృష్టించిన పెగాసస్ స్పైవేర్‌ను ఏయే దేశాల్లో ఎవరెవరిపై ప్రయోగించారో అంతర్జాతీయ జర్నలిస్టు, మానవ హక్కుల సంస్థలు, ఆయాదేశాల వార్తాసంస్థలే తేల్చాయి. అయినప్పటికీ భారత ప్రభుత్వం తాను ఆ స్పైవేర్‌తో నిఘాను నిర్వహించానని ఒప్పుకోవడానికి సిద్ధంగా లేదు. అంతా చట్టబద్ధంగా జరుగుతోందని, అక్రమ నిఘాకు భారతదేశంలో ఆస్కారం లేదని నూతన ఐటీ, కమ్యూనికేషన్ల మంత్రి అశ్వినీ వైష్ణవ్ అంటున్నారు. కాని ఇజ్రాయిల్ స్పైవేర్‌ను భారతదేశం కొన్నదో లేదో ఆయన చెప్పలేదు. ఆయనకు ముందు ఐటీ మంత్రిగా ఉన్న రవిశంకర్ ప్రసాద్ కూడా ధ్రువీకరించలేదు, తమ స్పైవేర్‌ను కేవలం ప్రభుత్వాలకే అమ్ముతానని ఇజ్రాయిల్ సంస్థ ప్రకటించింది. ఇప్పటికే భారత్‌లో ఫోన్లపై పెగాసస్ దాడి జరిగిందని ధ్రువపడింది కనుక మనదేశంలో ఈ స్పైవేర్ ఉపయోగించింది ఎవరు? ఎందుకు ఉపయోగించారు? ఈ అనుమానాలు నివృత్తి కాకపోతే ఈ దేశంలో జర్నలిస్టులతో ఏ కీలక వ్యక్తీ ఫోన్‌లో మాట్లాడడానికి సిద్ధపడరు. అంతేకాదు, ఇలాంటి నిఘా పరికరాలు దేశ రాజకీయ ఆర్థిక, సామాజిక వ్యవస్థల్ని అతలాకుతలం చేసే అవకాశాలున్నాయి. ముఖ్యమంత్రుల్ని నియంత్రించడానికి, ప్రతిపక్ష నేతల్ని బలహీనపరచడానికి, వ్యాపార రహస్యాలు చేరవేయడానికి, ప్రశ్నించే గొంతుల్ని నిర్వీర్యం చేయడానికి తోడ్పడతాయి. ఎన్నికల ఫలితాలను తారుమారు చేసేందుకు కూడా ఉపయోగవడవచ్చునని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆఖరుకు మనిషిని మనిషి అనుమానించే పరిస్థితి తలెత్తుతుంది. ఇప్పటికే అనేక కేంద్రీకృత చట్టాలను ప్రయోగించి రాష్ట్రాల అధికారాలను నిర్వీర్యం చేస్తున్న కేంద్రం ఈ నిఘా సాఫ్ట్‌వేర్‌తో మొత్తం దేశంపై ఉక్కుపిడికిలి బిగించి సమాఖ్య స్ఫూర్తిని పూర్తిగా కాలరాచే అవకాశం లేకపోలేదు. 2014లో మోదీ సారథ్యంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రత్యర్థుల్ని నిర్వీర్యం చేయడానికి, ప్రభుత్వాలను గద్దెదించడానికి, నేతలను తమ వైపుకు తిప్పుకోవడానికి అవలంబించిన మార్గాలు చూసిన తర్వాత ఒక ఆరోగ్యకరమైన ప్రజాస్వామ్య సంస్కృతి మన దేశంలో కోల్పోయామేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పుడు పెగాసస్ మోదీ సర్కార్‌పై పొగమంచులా కమ్ముకుంది. ఈ పొగమంచును ఛేదించి తన నిజాయితీని నిరూపించుకోవాల్సిన బాధ్యత మోదీ ప్రభుత్వానిదే, దీన్నంతా అంతర్జాతీయ కుట్రగా అభివర్ణించి తప్పుకోవాలని ప్రయత్నిస్తే చెల్లదు. లేకపోతే ప్రతిపక్షాలే కాదు, స్వపక్షాలు కూడా తమ నీడను తామే నమ్మని పరిస్థితి ఏర్పడుతుంది.

ఇంకా ఎన్ని ప్రాణాలు బలి కావాలి ?

ఇటీవల తిరువనంతపురంలో ఒక మహిళ తన కుమారుణ్ణి దేవుడికి బలిచ్చింది. మొన్న ఒక మహిళ దేవుడు పిలుస్తున్నాడంటూ ఆత్మహత్య చేసుకుంది. మదనపల్లి జంటహత్యల మాటున ఏ బాబా బోధనలు దాగి వున్నాయో ప్రభుత్వం నిగ్గుతేల్చలేక చేతులు ఎత్తేసింది. జనవరిలో ఇద్దరు బాలికలను వారి తల్లిదండ్రులే అత్యంత కిరాతకంగా చంపటానికి ప్రేరేపించబడిన అతీంద్రీయ శక్తులు ఏవి? హైదరాబాద్‌లోని డాక్టర్లు ఆ మధ్య మృత్యుంజయ యాగం చేశారు. మూడు సంవత్సరాల క్రితం తూర్పు గోదావరి జిల్లాలో ఏసుప్రభు పిలుస్తున్నాడంటూ ముగ్గురు మహిళలు ఉరి వేసుకొని చనిపోయారు. అదే సమయంలో ఢిల్లీలో ఎవరో స్వామి చెప్పాడని మోక్షం కోసం పదకొండు మంది ఆత్మహత్య చేసుకున్నారు. ఇంత దుర్మార్గాలు దేశంలో జరుగుతుంటే వాటిని అరికట్టవలసిన మన నాయకులు ఎం చేస్తున్నారు? బాబాలు, పీఠాధిపతులు వారి సామ్రాజ్యాలను విస్తరించుకుంటున్నారు. ఆశ్రమాల పేరుతో నేర సామ్రాజ్యాలను స్థాపించుకుంటున్నారు. ఈ హత్యల వల్ల ఒక్క బాబాగాని, ఒక్క స్వామిగాని, ఒక్క పీఠాధిపతిగాని, ఒక్క ఫాస్టరుగాని నోరు తెరవడు. వీళ్ళు తేలుకుట్టిన దొంగల్లా ఎందుకున్నారు? ఒక్క రాజకీయ నాయకుడు నోరెత్తలేదు! ఎందుకని? మదనపల్లి హత్యలు లాంటివి ఇంక జరగకుండా, పెరగకుండా ఉండేందుకు భక్తి పేరుతో, అధ్యాత్మికం పేరుతో బాబాల వ్యాపార కేంద్రాల గుట్టు రట్టు చెయ్యవలసిన అవసరం ఎంతైనా వుంది. ఇంకొకవక్క కరోనా వలన ప్రజలు భయ భ్రాంతులకు గురై అష్టకష్టాలు పడుతుంటే, వారి బలహీనతలను ఆసరా చేసుకొని ఒకరు ఆవుమూత్రం తాగితే కరోనా పోతుందని, ఇంకొకరు ఆవు పేడ ఒంటికి పూసుకుంటే పోతుందని, మరొకరు గాయత్రీ మంత్రం పఠిస్తూ కూర్చుంటే కరోనా పరార్ అని, ఇంకొక స్వామి యాగాలు చేస్తుంటే కారోనా రాదని, ఈయన గారు చిన్నప్పటి నుండి యాగాలు చేస్తూనే ఉన్నాడు గదా! మరి కరోనా ఎందుకొచ్చిందని ఒక్కరు అడగరు. ఇంకొకరు నా వంటకం కరోనాని తగ్గిస్తుంది అనుమతి ఇవ్వండని ప్రభుత్వాలను బెదిరించటం. ఎటు పోతున్నాం మనం? ఇంకొకవైపు శాస్త్రీయ విజ్ఞానం ద్వారా కనిపెట్టిన టీవీ లలో అజ్ఞానపు బోధనలు, రంగురాళ్లు వేళ్ళకు ధరిస్తే జీవితాలు మారతాయని, పేరు మార్చుకుంటే కష్టాలు పోతాయని, అష్టలక్ష్మి యంత్రాన్ని, రుద్రాక్షలను మెడలో వేసుకుంటె అదృష్ట దేవత నెత్తినెక్కి కుర్చుంటుందని ఒకటే ఊదర. ఈ ప్రకటనలు నమ్మి ఎంతో మంది మోసపోయారు. అయినా ప్రభుత్వాలలో ఏమాత్రం స్పందనా లేదు. కనుక ప్రభుత్వం తక్షణమే మూఢ నమ్మకాల నిరోధక చట్టం ఏర్పరచి, అందులో పైన పేర్కొన్న మూఢన మ్మకాలను చేర్చి, వాటిని ప్రోత్సహిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది.

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఉపాధ్యాయ సంఘాలు తమ సమస్యలు గురించి అధికారులతో అనేక సార్లు ప్రాతినిధ్యాలు, చర్చలు చేసినప్పటికి పరిష్కారం కాలేదు, సమస్యలతో ఉపాధ్యాయులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. 2018 జూలై నుండి అమలు కావలసిన పిఆర్సి ఇప్పటికే 36 నెలలు ఆలస్యం అయ్యింది, ఈ సంవత్సరం బడ్జెట్ లో పిఆర్సి అమలు కొరకు ఎటువంటి నిధులు కేటాయించలేదు. కాలయాపన కమిటీలు ఏర్పాటు చేయకుండా అధికారంలోకి వచ్చిన వారం రోజులలోగా సిపిఎస్ రద్దు చేసే చిత్తశుద్ధి ఉందన్న ప్రభుత్వం నేటికి సిపిఎస్ రద్దు రద్దు చేయకుండా కాలయాపన చేస్తూనే ఉన్నది. నిత్యావసర వస్తువులు ఆకాశాన్ని అంటుతున్న కొరత ఏర్పడుతోంది. పాఠశాల విద్యలో ప్రస్తుతం ఉన్న 10ం2 విద్యా విధానం స్థానంలో జాతీయ విద్యా విధానం 2020 ప్రకారం 5ం3ం3ం4 విధానాన్ని తీసుకువస్తామని, పూర్వ ప్రాథమిక విద్యకు ప్రాధ్యానత ఇస్తామని, పాఠశాల వ్యవస్థను పునర్ వ్యవస్థీకరణ చేస్తామని సర్కులర్ 172 లో ప్రభుత్వం పేర్కొన్నది. ప్రాథమిక పాఠశాల నుండి 3,4,5 తరగతులను విడదీసి ప్రాథమికోన్నత లేదా ఉన్నత పాఠశాలకు తరలిస్తామని పేర్కొన్నది. విద్యా హక్కు చట్టం 2009 మేరకు 1 కి.మీ. లోపే ప్రాథమిక విద్య అందుబాటులో ఉండాలన్న నిబంధనకు భిన్నంగా ఈ నిర్ణయం ఉంది. 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలకు తరలిస్తే పేద, బడుగు, బలహీన వర్గాల పిల్లలు డ్రాపౌట్ గా మిగిలిపోయే పరిస్థితి ఉన్నది. పాఠశాలల ఏర్పాటు, నియామకాలు, పదోన్నతులు వంటి అంశాలపై స్పష్టతను ప్రభుత్వం ఇవ్వాలి. కోవిడ్ తో మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు కారుణ్య నియామకాలు జ్యాప్యం లేకుండా చేపట్టుటకు నిబంధనలు సవరించి అమలు చేయవలసి ఉంది. అలాగే ఉపాధ్యాయుల పి.ఎఫ్, ఎపిజిఎల్ఐ తుది చెల్లింపులు, ఋణాలు ఎప్పటికి అందుతాయో అగమ్యగోచరంగా ఉన్నది. గత కొద్ది నెలలుగా ఒకటో తేదీకి జీతాలు అందని పరిస్తితి ఉంది, జీతాలు జిల్లాలు వారిగా, విడతల వారిగా, బ్యాచ్ వారిగా 10 నుంచి 15 తేదీల వరకు చెల్లించే విధానం వచ్చింది. కాబట్టి ఒకటవ తేదికి జీతాలు, పదవీ విరమణ మరుసటి రోజు పెన్షన్ సౌలభ్యాల చెల్లింపులకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. పీఆర్సీ 36 నెలలు ఆలస్యమైనా, 6 విడతల డి.ఎ. బకాయిలున్నా, సిపిఎస్ రద్దు నిర్ణయం ప్రకటించకున్నా కోవిడ్ పరిస్థితుల నేపథ్యంలో ఆరు నెలలకొకసారి ఇవ్వవలసిన కరువు భత్యం బకాయిలు 6 విడతలు పెండింగ్ లో ఉన్నాయి. పదవీ విరమణ పొందిన, మరణించిన ఉపాధ్యాయుల పెన్షన్ సౌలభ్యాలు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మరుసటి రోజునే చెల్లించవలసి ఉండగా నెలల తరబడి ఆలస్యం అవుతున్నాయి. ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమాన్ని మాత్రం పట్టించుకోవడం లేదు. ప్రతి సంవత్సరం జనవరి 1న జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని, ఉపాధ్యాయ పోస్టుల భర్తీ పూర్తి స్థాయిలో చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించిన ప్రభుత్వం ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవడం లేదు, అందువల్ల దాదాపు 25000 ఉపాధ్యాయ పోస్టులు నేటికీ ఖాళీగా ఉన్నాయి. నెలవారి వదోన్నతులు చేపట్టకపోవడంతో ఉన్నత పాఠశాలల్లో వేలాది పోస్టులు ఖాళీగా ఉండటంతో సబ్జెక్టు టీచర్ల దృష్ట్యా ఉపాధ్యాయులు వేచి చూసినప్పటికి ప్రభుత్వం స్పందించడం లేదని, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను అనుకున్న తేదీకి అమలు చేస్తున్న ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమంపై శ్రద్ధ చూపడం లేదని ఉపాధ్యాయ సంఘాలు అంటున్నాయి.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ఫ్యాప్టో (ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య) దశలవారి పోరాటానికి పిలుపునిచ్చింది. నిరసన కార్యక్రమాలు చేపడతామని పేర్కొన్నారు. ఈ నెల 23వ తేదీన తాలుకా కేంద్రాలలో మొదటి దశలో ఫ్యాప్టో ధర్నా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. పిఆర్సి నివేదికను వెంటనే బహిర్గతపరచి జూలై 1, 2018 నుండి అమలు చేయాలని, నిలుపుదల చేసిన డి.ఎ.లతో కలిపి పెండింగ్ లో ఉన్న మొత్తం ఆరు డి.ఎ.లను వెంటనే మంజూరు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, అన్ని యాజమాన్యాలలోని పాఠశాలల్లో నెలవారి పదోన్నతులు చేపట్టాలని, ప్రాథమిక పాఠశాల నుండి 3,4,5 తరగతులకు తరలించరాదని, జాతీయ నూతన విద్యా విధానం అమలులో భాగంగా ప్రీ ప్రైమరీ, 10ం2 మరియు వివిధ కేడర్ల ఉపాధ్యాయుల వదోన్నతులపై స్పష్టతనివ్వాలని, కోవిడ్ తో మరణించిన ఉపాధ్యాయ కుటుంబాలకు గ్రీన్ చానెల్ ద్వారా కారుణ్య నియామకాలు చేపట్టాలని, వదవీ విరమణ పొందిన , మరణించిన ఉపాధ్యాయుల పెన్షన్ సౌలభ్యాలు జాప్యం లేకుండా మంజూరుకు చర్యలు తీసుకోవాలని, ఎపిజిఎల్ఐ, పి.ఎఫ్ ఋణాలు, తుది చెల్లింపులు సకాలంలో చెల్లించాలని ఉపాధ్యాయ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఎంతోకాలంగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి.

– వాసిలి సురేష్
9494615360

అభివృద్ధికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పెద్దపీట: మల్లాది విష్ణు

58వ డివిజన్ లో రూ. కోటి విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన

విజయవాడ,ప్రజాపాలన ప్రతినిధి: ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారు పాలన సాగిస్తున్నారని సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మల్లాది విష్ణు అన్నారు. 58వ డివిజన్ తోటవారి వీధిలో రూ. కోటి వ్యయంతో క్రాస్ రోడ్లకు సీసీ డ్రెయిన్లు మరియు తారు రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ నగర ప్రజలు ఆశించిన స్థాయిలో నేడు నగరంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. గత తెలుగుదేశం పాలనలో నగరం పూర్తి నిర్లక్ష్యానికి గురైందన్నారు. కొత్తగా ఏర్పడుతున్న కాలనీలకు మౌలిక సౌకర్యాలను కల్పించడంలోనూ ఘోరంగా విఫలమయ్యారని పేర్కొన్నారు. కానీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక మౌలిక సదుపాయాల కల్పనకు అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వడమైనదని వెల్లడించారు. 14వ , 15 వ ఆర్థిక సంఘం నిధులతో పాటుగా ముఖ్యమంత్రి నిధుల నుంచి కూడా నగర అభివృద్ధికి విశేషంగా నిధులు కేటాయించడం జరిగిందన్నారు. ఒక్క 58వ డివిజన్ లోనే ఈ రెండేళ్లలో రూ. 8.50 కోట్ల అభివృద్ధి పనులు చేపట్టగా రూ. 3 కోట్ల 44 లక్షల పనులను పూర్తి చేసినట్లు తెలిపారు. మరో రూ. 5 కోట్ల పనులు వివిధ దశలలో ఉన్నట్లు వెల్లడించారు.

జగనన్న అందిస్తున్న సంక్షేమ పాలనను ఆదర్శంగా తీసుకుని కార్పొరేటర్లు స్థానిక సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని మల్లాది విష్ణు అన్నారు. కార్యక్రమంలో 58వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి అవుతు శ్రీశైలజ శ్రీనివాసరెడ్డి, నగర నాయకులు ఉమ్మడి వెంకటరావు, శోభన్, వీఎంసీ ఈఈ వి.శ్రీనివాస్, డీఈ బి.గురునాథం, డీఈ రామకృష్ణ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీరు, డ్రైనేజీ సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్న ఎమ్మెల్యే

ఏలూరు, ప్రజా పాలన ప్రతినిధి : దెందులూరు నియోజకవర్గం శాసనసభ్యులు కోటార్ అబ్బయ్య చౌదరి గారు క్షణం తీరిక లేకుండా నియోజకవర్గంలో అన్ని గ్రామాల పర్యటించి సాగునీరు తాగునీరు రోడ్లు డ్రైనేజీలు తక్షణమే పరిష్కార మార్గం చూపిస్తున్న మన శాసన సభ్యులు ఈరోజు దెందులూరు నియోజకవర్గంలో పర్యటించినప్పుడు అక్కడ గ్రామ ప్రజలకు అవసరాలకు అనుగుణంగా తక్షణమే పరిష్కారమార్గం చూపిస్తున్న దెందులూరు శాసనసభ్యులు కొటార్ అబ్బయ్య చౌదరి గారు వారి వెంట వైసిపి నాయకులు అభిమానులు గ్రామ ప్రజలు అక్కా చెల్లెమ్మలు కరోనా నిబంధనలు పాటిస్తూ వారి వెంట ఉన్నారు.

ముస్లీం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే సౌమ్య

నందిగామజులై21 ప్రజాపాలన ప్రతినిధి బుధవారం పవిత్ర బక్రీ ద్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లిం సోదర సో దరీ మణులకు మాజీ ఎమ్మెల్యే సౌమ్యశుభాకాంక్షలు తెలిపారు. త్యాగం, సహనం, ఐక్యమత్యానికి ప్రతీక బక్రీద్' అని అన్నారు. పవిత్ర ఇస్లానిక్ గ్రంథాల ప్రకారం తన ప్రియమైన వస్తువును త్యాగం చేయమని దేవు డు చెప్పినప్పుడు ప్రవక్త అబ్రహం తన కుమారుడు ఇ స్మాయిల్ ను త్యాగం(బలి) చేయడానికి సిద్ధపడతా డు. ఆయన త్యాగానికి మెచ్చిన అల్లాహ్ ప్రాణత్యాగా నికి బదులు ఓ జీవాన్ని బలివ్వాలని సూచిస్తారు. అ ప్పటి నుంచి బక్రీద్ రోజున ఖుర్బానీ ఇవ్వడం ఆనవా యితీగా మారింది. ఇందుకోసం బలిచ్చిన జీవాన్ని మూడు భాగాలుగా చేసి ఓ భాగం పేదలకు, రెండో భా గం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగిస్తారు. దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరిం చుకుంటూ ముస్లింలు ఈ పండుగను ప్రపంచ వ్యా ప్తంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రజలందరికీ అ ల్లా ఆశీస్సులు ఎల్లప్పు డూ లభించాలనిఆమె ఆకాం క్షించారు. ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ శు భాకాంక్ష లంటూ ఆయన పేర్కొన్నారు. భిన్నత్వంలో ఏకత్వమే మన దేశ గొప్పతన మని, కులమతాలకు అతీతంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవిం చాలని ఆయన ఆకాంక్షించారు. కాగా కోవిడ్ కార ణం గా ఈ ఏడాది ఇళ్ళ లోనే పండుగను నిరాడంబ రంగా జరుపుకోవాలని, ఖుర్బానీలకు బదులుగా పేదలకు సాయం చేయాలని ముస్లిం మతపెద్దలు సైతం పి లుపునిస్తున్నారని తెలిపారు.

తాగునీటి సమస్యపై రాజకీయం తగదు

గోనెగండ్ల ప్రజాపాలన ప్రతినిధి గోనెగండ్ల గ్రామంలోని తాగునీటి సమస్యపై మండల కన్వీనర్ ఉపాధ్యక్షులు నజీర్ సాహెబ్ ఎన్ వి రామాంజనేయులు మాట్లాడుతూ గోనెగండ్ల గ్రామం లోని త్రాగు నీటి సరఫరా విషయంలో సర్పంచ్ ను బాధ్యురాలిని చేయడం తగదన్నారు గోనెగండ్ల గ్రామంలో తెలుగు దేశం పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ప్రజలు ఆశీర్వదించి గెలిపించారు. దీనిని జీర్ణించుకోలేక అధికార పార్టీ నాయకులు నీటి సమస్యలు సృష్టిస్తున్నారు. ఎస్ఎస్ ట్యాంకు పర్యవేక్షణ మొత్తము అధికార పార్టీకి చెందిన గుత్తేదారు ని సమక్షం లోనే ఉంది. ఈ గుత్తేదారులు మోటార్లు సరిగా రిపేరు చేయించకుండా నిర్లక్ష్యం వహిస్తున్నాడు. ఈ నిర్లక్ష్యంతోనే గ్రామంలో తాగునీటి సరఫరా సక్రమంగా జరగడం లేదు. ఈయన నిర్లక్ష్యాన్ని ప్రజలందరూ గమనించాలి అని కోరుకుంటున్నాము. ఈ విషయాన్ని కొంతమంది సరిగా అవగాహన చేసుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. గత 25 సంవత్సరాలుగా ఎస్ఎస్ ట్యాంకు సర్పంచ్ గారి పరిధిలోనే ఉంటుంది. కానీ నేడు అధికార పార్టీ నాయకులు చేతిలోనే ఉంది. ఎస్ఎస్ ట్యాంకు పై సర్పంచ్ కు ఎలాంటి అధికారం లేకుండా చేశారు. కావున మేము ఈ సందర్భంగా ఎస్ ఎస్ ట్యాంక్ ను సర్పంచి పరిధిలోకి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. దీనివల్ల గ్రామంలో తాగునీటి సమస్య రాకుండా సర్పంచ్ గారు అన్ని విధాలా చర్యలు తీసుకోగలరు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్తామని తెలియజేస్తున్నాం. అధికారులు వెంటనే స్పందించి గ్రామంలోని నీటి సమస్యను వెంటనే పరిష్కరించగలరని కోరుతున్నాము. లేని పక్షంలో దీనిపైన తెలుగుదేశం పార్టీ పోరాటం చేస్తామని తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి తిరుపతయ్య నాయుడు, యూనుస్ భాష. టీఎన్ఎస్ఎఫ్ రమేష్ నాయుడు, జిలాన్ భాష, మదీనా పాల్గొన్నారు..

చల్లపల్లి సిసి కెమెరాల పనితీరును అభినందించిన ఎస్పీ సిద్ధార్థ్ కౌశల్

చల్లపల్లి–ప్రజాపాలన ప్రతినిధి నూతనంగా కృష్ణజిల్లా ఎస్పీ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం మొదటిసారిగా బుధవారం అవనిగడ్డ నియోజకవర్గంలోని చల్లపల్లి అవనిగడ్డ పోలీస్ స్టేషన్ లను సందర్శించిన జిల్లా ఎస్పీ సిద్ధార్ద్ కౌశిల్ భద్రతా ప్రమాణాలను మెరుగు పరిచేందుకు పోలీసువారు ఏర్పాటుచేసిన సీసీ కెమెరాల పనితీరు పరిశీలించారు తొలుత చల్లపల్లిలో పోలీస్ స్టేషన్ నుంచే నిఘా నేత్రంతో అన్ని ప్రధాన రహదారులు నిరంతరం పరిశీలిస్తూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణ పలురకాల సంఘ విద్రోహ నేరాలు హరికట్టే విధానం విజిబుల్ పోలీసింగ్ గురించి ఎస్పీకి వివరించిన చల్లపల్లి ఎస్ఐ డి.సందీప్ రోడ్డు ప్రమాదాలు అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా అమర్చిన నిఘా నేత్రాల విషయంలో ఎస్ఐ. సందీప్ చర్యలను జిల్లా ఎస్పీ అభినందించారు చల్లపల్లిలో దిశ యాప్ డౌన్లోడింగ్ విధానం వాటిని ప్రజలకు చేరువ చేయడంపై చల్లపల్లి సచివాలయ మహిళా పోలీసుల లావణ్య ఇతర సచివాలయ సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో ఎస్బీ డిఎస్పీ ధర్మేంద్ర, అవనిగడ్డ డీఎస్పీ మహబూబ్ భాషా, సిఐ జి.శ్రీనివాస్ ఉన్నారు.

విజయవాడ-ఉప్పులూరు మధ్య రెండో లైన్

విజయవాడ (రైల్వేస్టేషన్) ప్రజాపాలన ప్రతినిధి : విజయవాడ – ఉ పులూరు మధ్య వరకు నిర్మించిన రెండవ లైన్ ను నేడు జాతికి అంకితం చేయనున్నారు. 2017లో జరిగిన రైల్వే బడ్జెట్ లో విజయవాడ ఉప్పలూరు రైల్వే స్టేషన్ ల మధ్య18 కీలోమీటర్ల మేరకు విడుదల చేసిన బడ్జెట్ ఆదారంగా 2018 లో ప్రారంబించిన పనులు పూర్తిస్థాయిలో పూర్తైనాయి. దీనిని పరిశీలించడం కోసం డిల్లీ నుంచి కమీషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ అధికారి గురువారం ఉదయం విజయవాడ కు చేరుకోనున్నారు. అనంతరం విజయవాడ ఉప్పలూరు మధ్యపూర్తై న రెండవ లైను మార్గాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం సాయంత్రం మార్గాన్ని ప్రారంభించి జాతికి అంకితం చేయనున్నారు. ఈ రెండో లైను ప్రారంభతో విజయవాడ గుడివాడ మధ్య రైలుమార్గంలో ప్రయాణించే ప్రయాణికులకు చాల వరకు సమయం కలిసి వస్తుంది.

గొట్టుముక్కల గ్రామ కూడళ్ళలలో నోమాస్క్ నో ఎంట్రీ ర్యాలీ

మాస్క్ దరిద్దాం –కరోనాని తరిమికొడదాం . యరమ రెడ్డి త్రివేణి

కంచికచర్ల జులై 21ప్రజాపాలన ప్రతినిధి మాస్కు ధరించి కరో నా బారిన పడకుండా దూరంగా ఉండాలని యరమ రెడ్డి త్రివేణి అన్నారు,జిల్లా కలెక్టర్ జె .నివాస్ ఆదే శాల ప్రకారం, ఎన్జీవో వినియూత్ ఉమెన్స్ ప్రెసిడెంట్ యరమరెడ్డి త్రివేణి నో మాస్క్ నో ఎంట్రీ గొట్టుము క్క ల గ్రామ పరిధిలోని బుధవారం నాడు చిల్లర దుకా ణాలు , ప్రధా న కూడలిలో నోమాస్కు నో ఎంట్రీ ర్యా లీని నిర్వహిం చారు అక్కడ వ్యాపారస్తులకు కొనుగో లుదారులకు .ప్రతి ఒక్కరికి మాస్కు విధిగా ఉ ండాల ని తెలిపారు ,ప్రతి ఒక్కరూ బయటకు వచ్చేటప్పుడు మాస్కు తప్పని సరిగా ధరించాలని శానిటేజెషన్ చే సుకోవా లని సామాజిక దూరం పాటించి కరోనా బా రిన పడ కుండా ఉ ండాలని యరమ రెడ్డి త్రివేణి అ వగాహన కల్పించారు , గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహి స్తూ ప్రజలకు మాస్కు లను ధరించి తీసుకో వాల్సిన చర్యలను అవగాహన కల్పించారు ,బస్సుల్లో కార్లలో ఆటోల్లో , ద్విచక్ర వాహనాలపై ప్రయాణం చే సేటప్పు డు ప్రతి ఒక్కరూ మాస్క్ పెట్టుకొని ప్రయా ణించే యా లని తెలిపారు . కరోనా వైరస్ పూర్తిగా త గ్గలేదని కరో నా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాల ని సూచించారు.

మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ:శాసనస భ్యులు మొండితోక జగన్మోహనరావు,రాష్ట్ర ఫారెస్ట్ కార్పొరేషన్ డెవలప్మెంట్ చైర్మన్ డాక్టర్ మొండితోక అరుణ్

నందిగామజులై21ప్రజాపాలన ప్రతినిధి :పవిత్ర బక్రీద్ పండుగ సందర్భంగా ముందుగా ముస్లిం సోదర సోదరీమణు లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ అన్నా రు. ప్రతి ఒక్కరు శాంతి, సహనం, కలిగి ఉండటంతో పాటు ఎదుటి వారిపై కరుణ, ప్రేమ, వాత్సల్యం, కలిగి కష్టాల్లో ఉన్నవారిని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని సూ చించారు. ఈ పండుగను ప్రతి ఒక్కరు ఆనందంగా జ రుపుకోవడంతో పాటు కరోణ విపత్కర పరిస్థితుల్లో నియమ నిబంధనలు పాటించని ప్రతి ఒక్కరు ఆనం దంగా జరుపుకోవాలని, ఆ అల్లాగారి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఆకాంక్షించారు.

నామినేటెడ్ పదవుల భర్తీలోనూ సామాజిక న్యాయం

మర్యాదపూర్వకంగా కలిసిన తాతినేని, పడమట

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో నామినేటెడ్ పోస్టుల భర్తీలోనూ సీఎం జగన్మోహనరెడ్డి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 58 శాతం పదవులకు కేటాయించి సామాజిక న్యాయం పాటించారని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. కృష్ణాజిల్లా గుడివాడ పట్టణం రాజేంద్రనగర్లోని నివాసంలో మంత్రి కొడాలి నానిని ఏపీఎస్ ఆర్టీసీ రీజనల్ బోర్డు చైర్ పర్సన్ గా నియమితులైన తాతినేని పద్మావతి మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రి కొడాలి నానికి పుష్పగుచ్ఛాన్ని అందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాతినేని పద్మావతి మాట్లాడుతూ నామినేటెడ్ పోస్టుల భర్తీలో ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక గుర్తింపు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తానని, ఆర్టీసీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. అలాగే కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ గా నియమితులైన గుడివాడ నియోజకవర్గం గుడ్లవల్లేరు మండలానికి చెందిన పడమట సుజాత మంత్రి కొడాలి నానిని కలవడం జరిగింది. రెండవ సారి డైరెక్టర్ గా తనను కొనసాగించడం పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికి, మంత్రి కొడాలి నానికి, వైసీపీ రాష్ట్ర నేత దుక్కిపాటి శశిభూషణ్ కు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సంక్షేమానికి బ్యాంక్ ద్వారా తనవంతు సేవలందిస్తానని పడమట సుజాత చెప్పారు. అనంతరం మంత్రి కొడాలి నాని మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో తొలిసారిగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 58 శాతం పదవులు దక్కాయన్నారు. 13 జిల్లాల్లోని ఏ జిల్లాలో కూడా 50 శాతం తగ్గకుండా పదవులు వచ్చాయన్నారు. మొత్తం 137 కార్పొరేషన్ పదవుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు 79 పదవులను కేటాయించడం జరిగిందన్నారు. మహిళలకు 69 పదవులు దక్కాయని చెప్పారు. మహిళలకు రాజకీయంగా సాధికారత కల్పించే దిశగా ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. కార్పొరేషన్ పదవుల భర్తీతో రాష్ట్రంలోని 13 జిల్లాల్లో అర్హులైన వారందరికీ సముచిత న్యాయం జరిగిందన్నారు. త్వరలో ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్ పదవులు కూడా భర్తీ కానున్నాయని తెలిపారుఛ. అధికారంలోకి వచ్చిన వెంటనే 139 కులాలతో 56 బీసీ కార్పొరేషన్లను ఏర్పాటు చేయడంతో పాటు వాటికి చైర్మన్లు, డైరెక్టర్లను నియమించడం జరిగిందన్నారు. అన్ని బీసీ కులాలు , కార్పొరేషన్లతో సమావేశాలను నిర్వహించి ఆయా కులాలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో బీసీలందరినీ కార్పొరేషన్ల ఏర్పాటుతో సీఎం జగన్మోహనరెడ్డి ఏకతాటిపైకి తీసుకువచ్చారని చెప్పారు. గత రెండేళ్ళుగా సీఎం జగన్మోహనరెడ్డి రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మంత్రి కొడాలి నాని పిలుపునిచ్చారు.

రాతి కట్టుబడి తో నిర్మిస్తున్న పశుపతి స్వరాలయం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న బాలినేని

ఒంగోలు కల్చరల్ జూలై 21 ప్రజాపాలన ప్రతినిధి శ్రీ సిద్దేశ్వరి కుర్తాళం, పీఠపాలిత వారి సంరక్షణ ఉన్న, ఒంగోలు రంగారాయుడు చెరువు దగ్గర ఉన్న బ్రాహ్మణ సేవా సమితి నిర్వహణ లో శ్రీ భువనేశ్వరి సమేత పశుపతి స్వరాలయం శివాలయం కు రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ శాఖ మంత్రి, బాలినేని శ్రీనివాస్ రెడ్డి. బుధవారం ఉదయం, ఆలయ నిర్మాణ పనులను పరిశీలించి, వారికి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు. అనంతరం మంత్రి బాలినేని మాట్లాడుతూ, నూతనంగా ఒంగోలు లో రాతి కట్టుబడి నిర్మిస్తున్న పశు పతి స్వరాలయం కుతనవంతు సహాయ సహకారాలు అందిస్తానని, మంత్రి తెలిపారు, ఈ సందర్భం గా ఒంగోలు బ్రాహ్మణ సేవా సమితి ఉపాధ్యక్షులు మహంకాళి వెంకట శేషయ్య, కార్యదర్శి గంజా రంగనాథ ప్రసాద్, సహాయ కార్యదర్శి సముద్రాల భీమశంకర శాస్త్రి, సభ్యులు మద్దులూరి హరి ప్రేమ్ నాథ్, మైనంపాటి సాయి, శనగవరపు శివ కుమార్, వంకాయలపాటి సత్యనారాయణమూర్తి, గ్రానైట్ అధినేత కృష్ణ, మద్దులూరి రవిబాబు, మంత్రీ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, వైయస్సార్ పార్టీ నగర అధ్యక్షులు, సింగరాజు రాంబాబు, ఆలయ నిర్మాణ కట్టుబడి శిల్పి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

తగ్గుముఖం పట్టిన కోవిడ్ -19 పాజిటివిటీ రేటు

– గుడివాడ డివిజన్లో 1.47 శాతం పాటివిటీ

– రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కొడాలి నాని

గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి : రాష్ట్రంలో కోవిడ్ –19 పాజిటివిటీ రేటు 2.83 శాతానికి తగ్గుముఖం పట్టిందని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) చెప్పారు. బుధవారం కృష్ణాజిల్లా గుడివాడలో మంత్రి కొడాలి నాని విలేఖర్లతో మాట్లాడారు. రాష్ట్రంలోని 8 జిల్లాల్లో మూడు కంటే తక్కువ పాజిటివిటీ రేటు ఉందన్నారు. మరో ఐదు జిల్లాల్లో మూడు నుండి ఐదు శాతం మధ్యలో పాజిటివిటీ నమోదవుతోందని తెలిపారు. కోవిడ్ కేసుల రికవరీ రేటు 98 శాతానికి పైగా ఉందని చెప్పారు. కరోనా సెకండ్ వేవ్ ను సమర్ధవంతంగా ఎదుర్కొంటున్నామని అన్నారు. దీనిలో భాగంగా పెద్దఎత్తున కరోనా నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తున్నామని చెప్పారు. గుడివాడ డివిజన్ లోని 9 మండలాల్లో 1,154 మందికి కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించామని చెప్పారు. వీరిలో 17 మందికి కరోనా వైరస్ సోకినట్టుగా నిర్ధారణ అయిందని తెలిపారు. మండవల్లి మండలంలో 12 మందికి పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి కరోనా వైరస్ సోకిందని చెప్పారు. అలాగే గుడివాడ రూరల్ మండలంలో 41 మందికి పరీక్షలు జరిపామని, వీరిలో ఇద్దరికి కరోనా వైరస్ సోకిందన్నారు. నందివాడ మండలంలో 62 మందికి పరీక్షలు నిర్వహించగా, వీరిలో ముగ్గురికి, కైకలూరు మండలంలో 122 మందికి పరీక్షలు నిర్వహించగా, వీరిలో ముగ్గురికి, గుడివాడ పట్టణంలో 137 మందికి పరీక్షలు జరుపగా, వీరిలో ఇద్దరికి, కలిదిండి మండలంలో 110 మందికి పరీక్షలు నిర్వహించగా, వీరిలో ఒకరికి, గుడ్లవల్లేరు మండలంలో 137 మందికి పరీక్షలు జరుపగా, వీరిలో ఒకరికి, పెదపారుపూడి మండలంలో 144 మందికి పరీక్షలు నిర్వహించగా, వీరిలో ఒకరికి, పామర్రు మండలంలో 323 మందికి పరీక్షలు జరుపగా, వీరిలో ఇద్దరికి కరోనా వైరస్ సోకినట్టుగా నిర్ధారణ అయిందని, ముదినేపల్లి మండలంలో కరోనా వైరస్ నిర్ధారణ పరీక్షలు నిర్వహించిన 66 మందిలో ఎవరికీ వైరస్ సోకలేదని తెలిపారు. డివిజన్లో పాజిటివిటీ శాతం 1.47 గా నమోదైందని మంత్రి కొడాలి నాని చెప్పారు.

ఇంకా దొరకని రేప్ నిందితుల ఆచూకీ

విజయవాడ, జూలై 21ప్రజాపాలన ప్రతినిధి ,:గుంటూరు జిల్లా సీతానగరంలోని కృష్ణానది పుష్కరఘాట్ లో నెల రోజుల క్రితం జరిగిన సామూహిక అత్యాచారం కేసులో ప్రధాన అనుమానితులు పోలీసులకు చిక్కకుండా తప్పించుకు తిరుగుతూ ముచ్చెమటలు పట్టిస్తున్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసులు ఎంతగా ఉపయోగించినా పోలీసులకు దొరకకుండా చక్కర్లు కొడుతున్నారు. తాడేపల్లిలోని అన్ని అనుమానిత ప్రదేశాలలో జల్లెడ పట్టినా ఫలితం మాత్రం శూన్యం? ఎక్కడ వేసిన గొంగళి అక్కడ అన్న చందంగానే ఉంది. దీంతో పోలీస్ ఉన్నతాధికారుల ఒత్తిడితో కింది స్థాయి సిబ్బంది తలలు పట్టుకుంటున్నారు.గుంటూరు జిల్లా సీతానగరం సామూహిక అత్యాచారం కేసులో ప్రధాన అనుమానితులు వెంకటరెడ్డి, కృష్ణ పోలీసులకు దొరకకుండా తప్పించుకొని తిరుగుతూ? పోలీసులకు చుక్కలు చూపిస్తున్నారు. అయితే ఈ ఘటన జరిగిన సమయంలో నిందితులను మూడు రోజులలో పట్టుకుంటామంటూ? పోలీసులు సవాల్ విసిరారు. సవాల్ ? సవాల్ గానే ఉండి పోయింది కానీ ప్రధాన అనుమానితుల జాడ కూడా కనిపెట్టలేక పోయారు తాడేపల్లి పోలీసులు.ఇప్పటికే పోలీసులు అనుమానిత ప్రాంతాలు జల్లెడ పట్టేశారు. అంతేకాకుండా సీతానగరం, తాడేపల్లిలో ఉన్న మనుషులు సంచరించని ప్రదేశాలను సైతం అడుగడుగునా వెతికారు. అయినా అనుమానితుల జాడ మాత్రం పసికట్టేకపోయారు. అయితే అనుమానితులతో నిత్యం మద్యం సేవిస్తూ?ప్రతి విషయంలో వారికి అండ దండలను ఇస్తున్న తాడేపల్లిలోని కింది స్థాయి సిబ్బందికి అనుమానితుల జాడ తెలిసే ఉంటుందని వెంకటరెడ్డి, కృష్ణల ప్రధాన సన్నిహితులు కొంతమంది అనుకుంటూ ఉండటం విశేషం. అయితే ఇప్పటికే గుంటూరు జిల్లా, విజయవాడ పోలీసులు సంయుక్తంగా గంజాయి, బ్లేడ్ బ్యాచ్ గ్యాంగ్ ల కు చెందిన 250 మందిని పోలీసులు విచారించారు.అయినా నిందితుల ఆచూకీ దొరకలేదు.ఈ ఘటన జరిగి 30 రోజులు గడుస్తున్నా కేసు నత్తనడకన సాగుతోంది. అనుమానితుల కోసం తాడేపల్లి, సీతానగరం బ్లేడ్ బ్యాచ్, గంజాయి సేవించే వారి లిస్ట్ తీసుకుని పరిసర ప్రాంతాలలో ముమ్మరంగా గాలిస్తున్నారు. గుంటూరు జిల్లా ఎస్పీ స్వయంగా రంగంలోకి దిగి ఆరు ప్రత్యేక పోలీస్ టీం లను ఏర్పాటు చేయడంతోపాటు క్రైం ఇన్వెస్టిగేషన్ లో అనుభవం ఉన్న పోలీస్ అధికారులతో మరో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినా ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తోంది.ఇదిలా ఉంటే పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంత ఉపయోగించినా ఫలితం లేకపోవడంతో పోలీసులు మూఢనమ్మకాలపై ఆసక్తి చూస్తున్నారు. ప్రధాన అనుమానితులలో ఒక వ్యక్తి పోలీసులను మూఢనమ్మకాల వైపు మళ్ళించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే తాడేపల్లి పోలీసులు గుంటూరు జిల్లా వినుకొండలోని ఓ అంజనం వేసే వ్యక్తి వద్దకు వెళ్ళితే? సీతానగరం అత్యాచారం కేసులో ప్రధాన అనుమానితులు కృష్ణ, వెంకటరెడ్డి జాడ తెలుస్తుంది అని వినుకొండ తీసుకువెళ్ళాడు. అయితే అంజనం వేసే వ్యక్తి అప్పటికే చనిపోయాడని స్థానికులు పోలీసులకు చెప్పడంతో కంగుతిన్న పోలీసులు నిరుత్సాహంతో వెనుతిరిగి తాడేపల్లి పోలీస్ స్టేషనుకు చేరుకునట్లు తెలుస్తోంది.అయితే ఆ అనుమానితుడు పోలీసులకు జాడ తెలిపేందుకు తీసుకువెళ్ళాడా? లేక తప్పు దొవపట్టిస్తున్నాడా?. అని స్టేషన్ కు వచ్చిన తరువాత ఆలోచిస్తు?.. పోలీసులు తలల పట్టుకున్నట్లు సమాచారం. మరోవైపు ఈ కేసులో నిందితులకు తాడేపల్లి పోలీస్ స్టేషన్లు లో హోంగార్డులకు మంచి సంబంధాలు ఉండటం వల్లన ఎప్పటికప్పుడు సమాచారం జారవేయడం వల్లన ప్రధాన అనుమానితులు తేలిగ్గా తప్పించుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి.ఏది ఏమైనా పోలీస్ ఉన్నతాధికారులు ఎంత ప్రత్యేక దృష్టి పెట్టినా?. స్టేషన్ సిబ్బంది సపోర్ట్ చేయలేక పోవడం వల్లనే ప్రధాన అనుమానితులను పట్టుకోవడంలో విఫలం అవుతున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇదిలా ఉంటే మరో పక్క పోలీసులు అనుమానితులు సెల్ ఫోన్ కాల్ లిస్ట్ అధారంగా రెండు సంవత్సరాల క్రితం ఎవరెవరితో మాట్లాడారు? అనే కోణంలో పోలీసులు విచారణ చేస్తున్నారు.తాజాగా రెండు రోజు క్రితం తెలంగాణ భద్రాచలంకు రెండు ప్రత్యేక బృందాలు వెళ్ళి ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకువచ్చి రెండు రోజులు విచారించినట్లు తెలుస్తోంది? అతని వద్ద నుంచి కూడా ఎలాంటి సమాచారం రాకపోవడంతో తిరిగి పంపేసినట్లు సమాచారం. మరోపక్క ప్రధాన అనుమానితుల సన్నిహితులు కఠారి గోపి, సురేష్, రాజేష్ అలియాస్ అరిటి పండు ఈ ముగ్గురిని పోలీసులు తనదైన శైలిలో విచారించి వదిలిపెట్టినట్లు సమాచారం. అయితే ఈ ముగ్గురు అనుమానితులు చెప్పిన విధంగా కేసు విచారణ ఏ మాత్రం ముందుకు సాగకపోవడంతో పోలీసులు తలలు పట్టుకుంటున్నారు.ఇప్పటికీ గుంటూరు జిల్లా పోలీసులతో పాటు విజయవాడ కమిషనరేట్ పరిధిలో ఉన్న సీసీఎస్ పోలీసులు, ఐడి పార్టీ పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు ఇద్దరు అనుమానితుల కోసం గాలించడంతో పాటు నిందితుల ఇళ్ళవద్ద ప్రత్యేకంగా మఫ్టిలో ఎప్పటికప్పుడు నిఘా పెడుతూ పరిసర ప్రాంతంలో గమనిస్తూ ఉండటం గమనార్హం. ఇదిలా ఉంటే సీయం జగన్ మోహన్ రెడ్డి ఇంటికి సమీపంలోనే మహిళలకు భద్రత లేదని అలాంటప్పుడు రాష్ట్రంలో మహిళలకు భద్రత ఎక్కడ కల్పిస్తారని వివిధ రాజకీయ పార్టీలతో పాటు మహిళల సంఘాలు అగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.ఇప్పటికైనా పోలీసులు ఈ కేసును సీరియస్ గా తీసుకుని ప్రధాన అనుమానితులను పట్టుకుని బాధితురాలికి న్యాయం చేయడంతో పాటు ప్రభుత్వం ప్రతిష్ఠ ను కాపాడాల్సిన భాధ్యత పోలీసుల పైన ఎంతైనా ఉందని విశ్లేషకులు అంటున్నారు.

నిరంతరం త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటాం

– రాష్ట్ర విద్యుత్, అటవీ,శాస్త్ర సాంకేతిక, పర్యావరణ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి

ఒంగోలు ప్రజాపాలన ప్రతినిధి : ఒంగోలు నగరానికి నిరంతరం త్రాగునీటి సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర విద్యుత్, అటవీ,శాస్త్ర సాంకేతిక ,పర్యావరణ శాఖ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి వెల్లడించారు.బుధవారం స్థానిక ఒంగోలు 37వ డివిజన్ లోని చెన్నకేశ్వవ స్వామి లే ఔట్ లో1.65కోట్ల రూపాయలతో నిర్మించిన వాటర్ట్యాంకును మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర విద్యుత్, అటవీశాఖ మంత్రి మాట్లాడుతూ, ఒంగోలు నగర ప్రజలకు త్రాగునీటి కొరత లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు.ఒంగోలు చెన్నకేశ్వవ స్వామి లే ఔట్ లో500 కె.ఎల్.డి పరిమాణం తో నిర్మించిన వాటర్ ట్యాంక్ 1250 గృహాలకు నిరంతరం త్రాగునీటి సరఫరా చేసేందుకు నిర్మించడము జరిగిందన్నారు. ఒంగోలు నగరానికి త్రాగునీరు అందించడానికి, గుండ్లకమ్మ జలాశయం నుండి ఒంగోలు వరకు, త్రాగునీటి పైప్ లైన్స్ నిర్మాణానికి అవసరమైన70 లక్షల రూపాయల నిధులను, ప్రభుత్వం నుంచి మంజూరు చేయడానికి, చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు. ఒంగోలు నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతం చేయడానికి ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందని ఆయన చెప్పారు. అనంతరం ఒంగోలు నగరంలో అంజయ్య రోడ్లు లో, చైతన్య కార్డియాక్ సెంటర్ ను మంత్రి ప్రారంభించారు.ఒంగోలు నగరంలోని బాపూజీ గో సంరక్షణ సంఘం ఆధ్వర్యంలో, నిర్మించిన ఆఫీసు భవనాన్ని మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు నగరపాలక సంస్థ మేయర్ గంగాడ సుజాత, ఉప మేయర్ వేమూరి సూర్యనారాయణ, వై.సి.పి నాయకులు సింగరాజు వెంకట్రావు, ఐ.ఘన శ్యామ్, కటారి శంకర్రావు, తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణం వద్దని గ్రామస్థుల ఆందోళన

చీరాల(ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి : ప్రకాశం జిల్లా చీరాల మండలం, తోటవారిపాలెం గ్రామంలో, సెల్ టవర్ నిర్మాణం వద్దని, బుధవారం గ్రామస్థులు ఆందోళన చేపట్టారు. మహిళలు ఈ ఆందోళనకు నాయకత్వం వహించడం విశేషం. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మహిళలు మాట్లాడుతూ.. గతంలో ప్రక్కనే ఉన్న మిల్లులో ఒక సెల్ టవర్ నిర్మించే సమయంలో కూడా, ఇదేవిధంగా నిరసనలు వ్యక్తం అవగా, అప్పట్లో ఆ ప్రక్రియ నిలిచిపోయిందని చెప్పారు. అయితే అప్పట్లో ఆగిపోయినా, మళ్లీ ప్రయత్నాలు చేసి, సెల్ టవర్ నిర్మాణానికి అక్రమ పద్ధతులలో అనుమతులు తెచ్చుకున్నారని ఆరోపించారు. గ్రామంలో పోలేరమ్మగుడి, చర్చి, బడులు జనావాసాల మధ్య సెల్ టవర్ నిర్మాణానికి, పంచాయతీ అధికారులు కూడా అనుమతులు ఇవ్వడం గమనార్హమని చెప్పారు. సెల్ టవర్ నిర్మాణానికి, అనుమతి ఇచ్చే ముందు అవలంబించాల్సిన విధానాన్ని, పంచాయితీ అధికారులు పాటించలేదని తెలిపారు.ఈ వ్యవహారంలో లక్షల రూపాయలు చేతులు మారాయని వారు ఆరోపించారు. అయితే తాము వెనక్కు తగ్గేది లేదని, సెల్ టవర్ నిర్మాణం ఆగి పోయేదాకా పోరాడతామని మహిళలు చెప్పారు.

కిరణ్ కుమార్ మృతికి, కారణమైన పోలీసులపై చర్య తీసుకోకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం - మాజీ ఎంపీ.హర్షకుమార్

చీరాల(ఒంగోలు) ప్రజాపాలన ప్రతినిధి : ప్రకాశంజిల్లా చీరాలలో గత ఏడాది పోలీసుల నిర్లక్ష్యానికి, ప్రాణాలు కోల్పోయిన ఎరిచర్ల కిరణ్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని, అతని కుటుంబీకులు పట్టణంలో భారీర్యాలీ నిర్వహించి, స్థానిక ముక్కోణం పార్క్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కిరణ్ తండ్రి మోహనరావు మాట్లాడుతూ, గత ఏడాది నా కొడుకుని మాస్క్ లేదనే నెపంతో పోలీసుల నిర్లక్ష్యానికి చంపారని, అతనిపై ఏ విధమైన చర్యలు తీసుకోలేదని, ఇదే పరిస్థితులలో పోలీసుల కుటుంబాలు ఉంటే ఏమిచేస్తారని, గద్గద స్వరంతో ప్రశ్నించారు. – కిరణ్ కుమార్ మృతికి, కారణమైన ఎస్ఐ విజయ్కుమార్ పై చర్య తీసుకోకపోవడం, ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని, అమలాపురం మాజీ ఎంపీ.హర్షకుమార్ అన్నారు. మాస్క్ లేదనే కారణంతో, పోలీసుల నిర్లక్ష్యానికి గాయపడి, మృతి చెందిన కిరణ్ కుమార్ కుటుంబ సభ్యులను బుధవారం చీరాల వచ్చిన, మాజీ ఎంపీ.హర్షకుమార్ పరామర్శించారు. కిరణ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. – పట్టణంలోని థామస్ పేటకి చెందిన, యెరిచర్ల కిరణ్ కుమార్ ప్రథమ వర్ధంతికి, వైస్సార్సీపీ యువ నాయకులు కరణం వెంకటేష్ బాబు హాజరయ్యారు. కిరణ్ కుమార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట వైస్సార్సీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ వరికూటి అమృతపాణి, మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, వైసిపి నాయకులు ఉన్నారు.

బెట్టింగ్ ముఠా గుట్టు రట్టు

చీరాల(ఒంగోలు)ప్రజాపాలన ప్రతినిధి : ప్రకాశం జిల్లా చీరాలలో బెట్టింగ్ లకు పాల్పడుతూ, అమాయక ప్రజలను మాయ మాటలతో మభ్య పెట్టి, పదకొండు లక్షల ముప్పై ఒక్క వేల యాభై రూపాయలను కాజేసిన ముఠా గుట్టును, చీరాల ఒకటవ పట్టణ పోలీసులు.రట్టు చేశారు. చీరాల ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో, డీ ఎస్ పీ. పీ.శ్రీకాంత్ వెల్లడించిన వివరాల మేరకు, జవహర్ నగర్ కు చెందిన తుమ్మ ఉదయ ప్రసాద్,జాంద్ర పేట కు చెందిన కాట్ర వంశీ రామిరెడ్డి,చీరాల కు చెందిన చాపల వేణుగోపాల్ లు బెట్టింగ్ ముఠా గా ఏర్పడి ,చీరాలకు చెందిన అన్లైన్ బెట్టింగ్ పేరిట అమాయకులైన ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ముగ్గురు ముద్దాయిలు ఆన్ లైన్ ద్వారా అమాయక ప్రజలను మభ్యపెట్టి క్రికెట్ పందెలకు డబ్బులు పెట్టే లా, ప్రోత్సహించి అమాయక ప్రజలను మోసగించి, వారి వద్ద నుండి పదకొండు లక్షల ముప్పై ఒక్క వేల యాభై రూపాయలు వసూలు చేయడం జరిగిందన్నారు.వీరి మోసాన్ని గ్రహించి, చీరాల ఒకటవ పట్టణ సి.ఐ. అంబటి రాజమోహన్,రెండవ పట్టణ సి.ఐ.విజయ్కుమార్,ఒకటవ పట్టణ ఎస్.ఐ.నాగశ్రీనులు ముద్దాయిల ఆటకట్టించి, వారినుండి సొమ్మును స్వాధీనం చేసుకోవడం జరిగింది అని డి ఎస్పీ శ్రీకాంత్ తెలిపారు.ఎంతో చాకచక్యంగా వ్యవహరించి బెట్టింగ్ ముఠా ను అరెస్ట్ చేసిన వారిని అభినందించారు.

ఆయకట్టుకు నీరు విడుదల

కంచికచర్లజులై21ప్రజాపాలన ప్రతినిధి కంచికచర్ల మండలం గండేవల్లి గ్రామంలో మునేటి ఒడ్డున గల ఎత్తిపోతల పథకం ద్వారా బుధవారం వైసిపి నాయకుడు యన్ ఆర్ ఐ కూసు వేణు బాబు ఎత్తిపోతల పథకం మోటార్లు ఆన్ చేసి ఆయకట్టు కు నీరు విడుదల చేశారు. గండేపల్లి ఎత్తిపోతల పథకం కింద 2500 ఎకరాల ఆ యకట్టు ఉన్నది. ఈ ఏడాది ఆయకట్టు కింద రైతులు పంటల సాగు కు సిద్ధం కావటంతో మోటార్లు ఆన్ చే సి నీరు విడుదల చేశారు. ఆయకట్టు చివరి వరకు సా గునీరు అందేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎత్తిపోతల పథకం అధ్యక్షుడు కూసు పుల్లారావు సుంకర బాలాజీ సొసైటీ డైరెక్టర్ బొక్కా రవికుమార్ సుధాకర్ వైసిపి నాయకులు గుడుపూడి సత్యం తల మాల కిషోర్ మట్టా నరశింహరెడ్డి తేళ్ళ శ్రీనివాసరెడ్డి కంఠమనేని కోటేశ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐల వైపు చూడని జనం

విశాఖపట్టణం, జూలై 21ప్రజాపాలన ప్రతినిధి , :విశాఖ జిల్లాలో ఆరు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థలతోపాటు సుమారు అరవై వరకు ప్రైవేటు ఐటీఐలున్నాయి.అయితే వీటితో ఉపాధి అవకాశాలు ఉన్నా... విద్యార్థులు మాత్రం వీటి వైపు కన్నెత్తి చూసే పరిస్థితి లేదు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాధారణ డిగ్రీలు, పీజీలు పూర్తి చేసిన వారిలో చాలా మందికి ఉపాధి అవకాశాలు లభించని పరిస్థితులున్నాయి. పదో తరగతి పూర్తయ్యాక ప్రభుత్వరంగ, ప్రైవేటు కంపెనీల్లో ఉపాధినిచ్చే వాటిలో ఐటీఐ కోర్సులు ప్రధానమైనవి కావడంతో ప్రస్తుతం యువతరం వీటిపై దృష్టి సారిస్తున్నారు. ఐటీఐల్లో ఏడాది, రెండేళ్ల వ్యవధితో ట్రేడులున్నాయి. ఇవి పూర్తయిన తర్వాత ఏడాది నుంచి రెండేళ్ల పాటు అప్రెంటీస్ చేయాల్సి ఉంటుంది. పదో తరగతి పూర్తయిన తర్వాత మూడేళ్లు కష్టపడితే ఉపాధి అవకాశాలు పొందేందుకు ఆస్కారం ఉంటుంది. పిన్న వయసులోనే ఉద్యోగం సాధించేందుకు ఐటీఐ కోర్సులు బాటలు వేస్తాయి. ఆర్ఆర్బీ, బీహెచ్ఈఎల్, షిప్‌యార్డు, నేవల్ డాక్‌యార్డు, ఏపీజెన్‌కో, ఏపీఈపీడీసీఎల్ ట్రాన్స్‌ఫార్మర్ల తయారీ, ల్యాండ్ సర్వే వంటి ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలతోపాటు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చు.విశాఖ కంచరపాలెంలోని ప్రభుత్వ పాత ఐటీఐ, గాజువాకలో న్యూఐటీఐ, బాలికల ఐటీఐ అరకులోయ, చింతపల్లిలో ఆర్ఐటీఐ, నర్సీపట్నంలో ప్రభుత్వ ఐటీఐలున్నాయి. చింతపల్లి మండలం పెంటపాడు ఆర్ఐటీఐలో ఎలక్ట్రీషియన్, డ్రాఫ్ట్స్‌మెన్ సివిల్, ఫిట్టర్, మోటారు మెకానిక్ ట్రేడులు అందుబాటులో ఉన్నాయి. ఎనిమిది యూనిట్లకు మొత్తం 215 సీట్లు ఉన్నాయి. చింతపల్లికి అనుబంధంగా కొనసాగుతున్న సీలేరు ఐటీఐలో కార్పెంటరీ, ప్లంబర్, స్టెనోగ్రఫీ ట్రేడుల్లో 78 సీట్లు ఉన్నాయి. పెంటపాడు ఆర్ఐటీఐ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోంది. గత ఏడాది ఈ–లెర్నింగ్ పేరిట డిజిటల్ తరగతులను ప్రారంభించారు. ప్రపంచ బ్యాంకు నిధులు ఒకేషనల్ ట్రైనింగ్ ఇంప్లిమెంటేషన్ ప్రోగ్రాం (వీటీఐపీ) ద్వారా రూ.80 లక్షలు మంజూరు చేశారు. ఇప్పటికే ఉన్న అన్ని ట్రేడులకూ అవసరమైన అత్యాధునిక సాంకేతిక యంత్ర సామగ్రిని కొనుగోలు చేశారు. రూ.కోటిన్నర వ్యయంతో మరో రెండు షెడ్లు, నాలుగు తరగతి గదులు, అంతర్గత రహదారులు, రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. పారిశ్రామిక శిక్షణ సంస్థకు ప్రత్యేకంగా పరిపాలనా భవనం నిర్మాణానికి కేంద్రం రూ.41.5 లక్షలు మంజూరు చేసింది. ఈ నిధులతో చేపట్టిన కార్యాలయ నిర్మాణ పనులు చివరి దశకు వచ్చాయి. ఆర్ఐటీఐలోనే ఉంటూ చదువుకునేందుకు వీలుగా ప్రభుత్వం పోస్టుమెట్రిక్ వసతిగృహాన్ని మంజూరుచేసింది. కోఫా, డీజిల్ మెకానిక్ ట్రేడులు కొత్తగా ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు చేశారు. ఇవి అందుబాటులోకి వస్తే మరో 47 సీట్లు పెరిగే అవకాశం ఉంది. పెంటపాడు ఆర్ఐటీఐలోనే మోటారు మెకానిక్, వెల్డింగ్‌లో శిక్షణ పొందుతున్న 63 మంది విద్యార్థులను ఇటీవలే విశాఖ పంపారు. అక్కడ సిమెన్స్ కంపెనీ ఇండో జర్మన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ (ఐజీఐఏపీ) ఫోర్‌వీలర్, టూవీలర్ మరమ్మతులతోపాటు టిగ్, మిగ్ వెల్డింగ్‌పై నెల రోజులపాటు శిక్షణ ఇచ్చింది.

ఈ మూడు అలవాట్లు మీ తల్లిని ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉండేలా చేయగలవు

దేవుడు ప్రతిచోటా ఉండలేక అమ్మని సృష్టించాడు అంటారు. నిజమే, ప్రేమకి స్వచ్ఛమైన రూపంలా ప్రతిబింబిస్తుంది అమ్మ. తల్లి విలువ తెలిసిన ప్రతిఒక్కరికీ తల్లిప్రేమ విలువ తెలుస్తుంది. తల్లి అంటేనే ఒక అద్భుతం, కుటుంబానికి వెన్నెముకలా ఉంటూ, అందరి సంరక్షణకు బాధ్యత వహించే నిస్వార్థ జీవి అమ్మ.ఈ ప్రపంచమంతా మనల్ని విడిచినా, మన చేయి వదలకుండా మనకు మద్దతునిచ్చే ఒకే ఒక వ్యక్తి అమ్మ. ఆమె ఉదారత, సంరక్షణ, ఆప్యాయత, క్షమాగుణం ఏ ఇతర వ్యక్తితోనూ సరితూగదు. ఒక తల్లి ప్రేమను నిర్వచించడం ఎంతటి వారికైనా ఒక సవాలుగానే ఉంటుంది. ప్రతి ఒక్కరి వ్యక్తిగత అవసరాలను నిరంతరం గమనిస్తూ, తనవారికోసం, ఎటువంటి త్యాగానికైనా సిద్ధపడే అమ్మ అనిర్వచనీయం. అటువంటి అమ్మను జీవితాంతం సంతోషంగా చూసుకోవలసిన బాధ్యత మనమీద ఉంటుంది. అవునా?

కొన్నిరోజుల క్రితం, ప్రపంచ తల్లుల దినోత్సవం నాడు మంచిమంచి కాప్షన్లతో కూడిన చిత్రాలు, కొటేషన్లు, శీర్షికలను సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేస్తూ, వారివారి తల్లుల మీద ఉన్న ప్రేమను ప్రపంచంతో పంచుకోవడం అందరమూ చూశాము. కానీ మిగిలిన సంవత్సరమంతా అదే ప్రేమను కొనసాగిస్తున్నారా? లేదా కేవలం సోషల్ మీడియాలో లైకులు, షేర్ల కోసమే అన్నట్లు పోస్ట్ చేశారా? ఇక్కడ ఎవరినీ కించపరచడం లేదు. తల్లులను గుండెలలో పెట్టుకుని చూసే పిల్లలు ఉన్నట్లే, వారిని నిరంతరం తమచేష్టలతో భాదపెట్టే వారు కూడా ఈ ప్రపంచంలో సర్వసాధారణం. మారుతూ ఉన్న టెక్ ప్రపంచం కారణంగా పక్కన చేరి, బాగోగులు అడగాల్సిన వారు ఎప్పుడో కానీ, మెసేజ్ లేదా కాల్స్ ద్వారా చుట్టపు చూపుగా పలకరిస్తూ సంబంధాల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్నారు అన్నది వాస్తవం. ఆమెకు ఖరీదైన బహుమతులను ఇవ్వడానికి బదులుగా, ఇక్కడ చెప్పబడిన మూడు అలవాట్లను పాటిస్తున్నారేమో గమనిస్తూ ఉండండి. ఈ మూడు అలవాట్లు, ఆమెను సంతోషంగా, ఆరోగ్యంగా ఉండేందుకు దోహదం చేస్తాయి.

1. పోషకాహారాన్ని తీసుకోవడం:

తల్లి, వారి పిల్లలు తినగా మిగిలిపోయిన ఆహారాన్ని తినే అలవాటును కలిగి ఉంటుంది. దీనికి కారణం, ఆమె ఆహారాన్ని వృథాచేయటానికి ఇష్టపడక పోవడమే. మరియు కష్టపడి సంపాదించినది అన్న భావన. ఇలా పిల్లలు తినగా మిగిలిన బర్గర్/ పాన్కేక్ వంటి ఆహారాలను తరచుగా తీసుకోవడం కారణంగా, శరీరంలో అదనపు కేలరీలు పేరుకొనిపోయే ప్రమాదం ఉంది. క్రమంగా ఇది ఊబకాయానికి దారితీయవచ్చు.

మీ పిల్లలు తినే తీరు, పరిమాణం వయసు దృష్ట్యా మారుతుందని గ్రహించడం అత్యవసరం. పసిపిల్లలకు కొంత సమయం విరామం ఇచ్చిన తర్వాత భోజనం అవసరం ఉండవచ్చు, కానీ పెద్దలలో, జీర్ణవ్యవస్థ భిన్నంగా ఉన్న కారణాన, ప్రతి రెండు-మూడు గంటలకు ఒకసారి ఆహారాన్ని తీసుకోవలసిన అవసరం ఉండదు. కావున తీసుకునే ఆహారం మీద శ్రద్ధ ఉంచడం అవసరం.

డైట్ లో ఉన్నప్పుడు 10 ప్రమాదకరమైన విషయాలు మీకు తెలుసా?డైట్ లో ఉన్నప్పుడు 10 ప్రమాదకరమైన విషయాలు మీకు తెలుసా?

అంతేకాక, అధిక పనిఒత్తిడి కారణంగా మహిళల్లో అనేకమంది తరచుగా ఆహారాన్ని మరచిపోవడం, లేదా స్కిప్ చేయడం చేస్తుంటారు. సంవత్సరాలుగా, ఈ నిర్లక్ష్యం కొనసాగడం మూలంగా శరీరంలో అత్యంత ముఖ్యమైన పోషకలో పాలకు దారితీస్తుంది. శరీరం ఆరోగ్యకరమైన జీవక్రియలను కలిగి ఉండాలంటే, మన శరీరంలో తగినంత ప్రోటీన్ ఉండటం అవసరం.

కావున, మహిళలు వర్కింగ్ ఉమెన్ అయినా, గృహిణిగా ఉన్నా, బ్రొకోలీ, బాదం, గుడ్డు, కాటేజ్ చీజ్, చికెన్ బ్రెస్ట్, లీన్ బీఫ్, చేపలు, క్వినోయా మరియు వోట్మీల్ వంటి ప్రోటీన్ ఆధారిత ఆహారాలను తరచుగా తీసుకునేలా జాగ్రత్త వహించాలి.

2. వ్యాయామం తప్పనిసరి:

మన తల్లుల దైనందిక జీవనచర్యలలో బిజీషెడ్యూల్ నిమిత్తం, వ్యాయామానికి సమయం కేటాయించలేని స్థితిలో ఉంటూ ఉంటారు. కానీ ఒక ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలంటే, జీవనశైలికి సరిపోయేలా, మరియు శరీరం క్రియాశీలకంగా ఉండేందుకు వ్యాయామం తప్పనిసరిగా ఉంటుంది. వ్యాయామశాలకు వెళ్ళే సమయం లేనిపక్షంలో, ఇంటిలోనే కాస్త సమయం కేటాయించి కొన్ని వ్యాయామ పద్ధతులను అనుసరించడం మేలు. అంతేకాకుండా, జాగింగ్, నడక, ఏరోబిక్స్, యోగా వంటివి కూడా అనుసరించవచ్చు. క్రమంగా అదనపు కేలరీలు కరిగి, శరీరం చురుకుగా ఉండేలా సహకరిస్తుంది.

3. మెదడును శాంతపరచండి:

ఆరోగ్యకరమైన ఆహారం మరియు వ్యాయామాలు మీ శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచడానికి సూచించదగిన స్పష్టమైన మార్గాలుగా ఉన్నా కూడా, మానసిక ప్రశాంతత కూడా అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటిగా ఉంటుంది. తరచుగా మన తల్లులు, నిద్రలో ఉలికిపాట్లకు గురవడం లేదా, చిన్నచిన్న విషయాలకే టెన్షన్ గురవడం వంటివి చూస్తూనే ఉంటాం. దీనికి కారణం, వారు ప్రతిఅడుగులోనూ మన సంరక్షణ గురించి ఆలోచించడమే. వారికి మీ విధానాలు, నడవడికలపట్ల ధైర్యాన్నివ్వడం ద్వారా, వారు సంరక్షణా భావాన్ని కలిగి ఉండి సంతోషంగా ఉండగలరు. ఉదాహరణకు పిల్లలకు టిఫిన్ బాక్స్ ఏర్పాటు చేయడం దగ్గర నుండి, సరైన సమయానికి తింటున్నారా లేదా అని ఆలోచించడం వరకు నిరంతరం ఆలోచనలలో మునిగి ఉంటారు. మరియు కుటుంబ సభ్యుల, ఆర్థిక, ఆరోగ్య పర్యవేక్షణ మొదలైన అనేక అంశాల నడుమ వారి ఆందోళనలు కొనసాగుతూ ఉంటాయి. క్రమంగా కొన్ని ఆరోగ్యసమస్యలకు కూడా గురవుతూ ఉంటారు.

కానీ మీకు కూడా వ్యక్తిగత స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, ఉంటాయని మరువకండి. ఏమాత్రం వెసులుబాటు ఉన్నా, మీ ఆలోచనా దృక్పదం ప్రకారం నడుచుకోవడం కూడా అవసరం. అనగా సోషల్ మీడియా పర్యవేక్షించడం, మేకప్, షాపింగ్, సినిమా, ట్రిప్స్ వంటి వాటికి సమయాన్ని వెచ్చించడం అవసరం. మీ ఆసక్తులను అనుసరించి, పుస్తకాలను చదవడం, హస్తకళలు, పార్ట్-టైమ్ ఉద్యోగంలో చేరడం వంటివి కూడా మీకు సహాయపడగలవు. దీనితోపాటు, మీ మనస్సు మరియు శరీరానికి విశ్రాంతిని అందించే క్రమంలో కొన్ని గంటల శాంతియుత నిద్ర కూడా అవసరమని మరువకండి. మీ శిశువు కోసం రాత్రిమధ్యలో నిద్రలేచి పర్యవేక్షించడం సబబే, కానీ ఆ పని మీ భాగస్వామికి కూడా అప్పగించండి. భాద్యతలు పంచుకుంటేనే అది కుటుంబం అవుతుందని గుర్తుంచుకోండి. పైనచెప్పిన ఈ అంశాలన్నీ, ఆరోగ్యకరమైన మరియు సంతోషకరమైన జీవితాన్ని గడపడానికి మీరు తీసుకోదగిన ప్రాథమిక మార్పులలో కొన్ని మాత్రమే. తల్లిగా జీవన గమనం ప్రారంభించాక, అనేకరకాల ఒడిదుడుకులు ఎదురవడం సహజంగానే ఉంటుంది. కానీ తల్లులు ఎప్పటికీ, అన్ని సమస్యలను సంతులనపరచగల సూపర్ వుమన్స్ వలెనే ఉంటారు. వారి జాగ్రత్త కూడా మన భాద్యత అని మరువకండి.

డైట్ లో ఉన్నప్పుడు 10 ప్రమాదకరమైన విషయాలు మీకు తెలుసా?

బరువు తగ్గించే ప్రయత్నం కోసం ఈ రోజు అనుసరించడానికి అనేక మార్గాలు ఉన్నాయి. చాలా మంది అనేక మార్గాలు సూచిస్తున్నారు. టీ-ఓన్లీ డైట్, బాడీ క్లెన్సింగ్ పౌడర్ తీసుకోవడం పద్ధతి ప్రతి కొత్త మార్గం ప్రతిరోజూ అభివృద్ధి చెందుతోంది. ఈ కారణంగా మనలో చాలా మంది మనకు అనుసరించడానికి సులభమైన మార్గాలను ప్రయత్నించడం ద్వారా బరువు తగ్గాలని కోరుకుంటారు.కానీ వీటిలో ప్రతి దాని స్వంత హాని కలిగి ఉంటుంది. ఈ రోజుల్లో చాలా మంది సాధారణంగా అనుసరించే కొన్ని ఆహారాలు ఇక్కడ ఉన్నాయి. ఇలాంటి ఆహారాలు హాని కూడా కలిగించబడుతుంది. కాబట్టి ఇలాంటి డైట్స్‌కి దూరంగా ఉండటం మంచిది.

అస్పష్టమైన ప్రోటీన్ పౌడర్లు

అటువంటి ప్రోటీన్ పౌడర్లలోని ప్రోటీన్, తీపి మరియు ఇతర మసక పదార్థాలు అపానవాయువు, ఉబ్బరం మొదలైన వాటికి కారణమవుతాయి మరియు టాయిలెట్‌లో సగం సమయం స్తంభింపజేస్తాయి. ఇంకా డైట్ కంట్రోల్ కంపెనీలు అటువంటి ఉత్పత్తుల భద్రత మరియు సమర్థతపై లెక్కలు ఇవ్వవు. మరియు దాచిన నిజం ఏమిటంటే, ఇటువంటి మాయా పానీయాలలో, మీరు సాధారణంగా తీసుకునే దానికంటే ఎక్కువ కేలరీలు ఉన్నాయి.

టీ డైట్

వివిధ రకాల బరువు తగ్గించే పట్టికలలో టీ సిఫార్సు చేయబడింది. హెర్బల్ టీ తాగడం ద్వారా బరువు తగ్గడం సాధ్యమని ప్రత్యేకంగా సిఫార్సు చేయబడింది. ఇవి హెర్బల్ టీ అయితే ఇవి కూడా ప్రయోజనకరంగా ఉంటాయి. అందువల్ల, హెర్బల్ టీ తాగే ముందు, దాని పదార్థం గురించి మీ వైద్యుడిని సంప్రదించడం మంచిది.శరీరం నుండి వ్యర్థాలను తొలగించడానికి అనుసరించే టీ డైట్‌లో పేర్కొన్న టీ రకాల్లో చంద్రుడు విస్తృతంగా ఉపయోగించబడడు. ఈ ఆకు భేదిమందుగా పనిచేయడంలో ప్రత్యేకత కలిగిన ఆకు. కాబట్టి తరచుగా మలవిసర్జన అభివృద్ధి చెందుతుంది. అదనంగా, శరీరం డీహైడ్రేట్ అయినప్పుడు, అది ఎలక్ట్రోలైట్లను కూడా కోల్పోతుంది. ఇది కండరాల తిమ్మిరి మరియు గుండెపోటుకు దారితీస్తుంది. ఈ ఒక్క ఆకుతో రెండు రెట్ల కొవ్వును ఈజీగా కరిగించుకోవచ్చు...! అదెలాగో చూసెయ్యండి... ఈ ఒక్క ఆకుతో రెండు రెట్ల కొవ్వును ఈజీగా కరిగించుకోవచ్చు...! అదెలాగో చూసెయ్యండి...

సెలబ్రిటీలు అనుసరించే టాక్సిన్స్ ను వదిలించుకోవడానికి మార్గాలు చాలా మంది సెలబ్రిటీలు బరువు తగ్గడానికి కొన్ని పద్ధతులను అనుసరిస్తారని మేము విన్నాము. వారు నీరు మాత్రమే తాగడం, మాపుల్ జ్యూస్ తాగడం, ఎర్ర కారం కణాలు తినడం మరియు నిమ్మరసం మాత్రమే తాగడం వంటి షెడ్యూల్ తయారు చేసి ఉండవచ్చు. కానీ అదే పద్ధతిని అనుసరించడం వలన మీరు ఆ ప్రముఖుడిలా మారలేరు.దీనిని సాధారణంగా జీరో క్యాలరీ డైట్ అని పిలుస్తారు. ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది కానీ మీ శరీరంలో శక్తిని కోల్పోతుంది. మీ శరీరం వాంతి తప్ప మరేమీ చేయదు.మీ తెల్ల జుట్టు సహజంగా నల్లగా మారాలంటే.. ఈ టీ రెగ్యులర్ గా తీసుకోండి..మీ తెల్ల జుట్టు సహజంగా నల్లగా మారాలంటే.. ఈ టీ రెగ్యులర్ గా తీసుకోండి..

నామమాత్రంగా ఉపవాసం

ఈ రకమైన అడపాదడపా ఆహారం వివిధ ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉందని కొన్ని పరిశోధనలు చూపించాయి. కానీ అది మనకు సురక్షితం అని చెప్పలేము. క్రమం తప్పకుండా తినడంలో వైఫల్యం వికారం మరియు నిర్జలీకరణం వంటి దుష్ప్రభావాలకు దారితీస్తుంది. ఈ ఆహారాన్ని అనుసరించడం బరువు పెరగడానికి దారితీస్తుంది. మీరు కాలక్రమేణా మీ శరీర జీవక్రియను నెమ్మది చేయవచ్చు.

కెటోజెనిక్ డైట్

ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాచుర్యం పొందిన ఆహారాలలో ఒకటి కీటో డైట్, దీనిని మెథడోజెనిక్ డైట్ అని కూడా పిలుస్తారు. ఈ రకమైన ఆహారం అధిక కొవ్వు, తక్కువ కార్బోహైడ్రేట్‌ను లక్ష్యంగా చేసుకుంటుంది. శరీరానికి కార్బోహైడ్రేట్ల నుండి అవసరమైన శక్తిని తీసుకోకుండా కొవ్వును కాల్చడానికి ఇది ఒక మార్గం. ఈ రకమైన కొన్ని ఆహారాలు మీ శరీరం 10% కేలరీలను మాత్రమే బర్న్ చేయడానికి సహాయపడతాయి. అదే సమయంలో,ఔషధాల ద్వారా నయం చేయలేని మూర్ఛ వంటి రుగ్మతలకు కీటో డైట్ సహాయపడుతుంది. తీవ్రమైన ఆహారం మెదడు కెమిస్ట్రీని ప్రభావితం చేస్తే, అది మీకు చాలా తీవ్రంగా ఉంటుంది.

డైట్ డైట్ ప్లాన్ మాత్రమే

మష్రూమ్ డైట్, కుకీ డైట్, పబ్లిమాస్ డైట్. అది మాత్రమే ఆహారం మాత్రమే. మీ బరువు తగ్గడానికి నిపుణులు సిఫారసు చేసే ఏకైక ఆహారం మీకు ఇష్టమైన ఆహారం అయినప్పటికీ, ఇది ప్రమాదంతో నిండి ఉంది. ఒకే సమయంలో వేర్వేరు ఆహారాన్ని దాటవేయడం పోషకాహార లోపం మరియు స్వల్పకాలిక లేదా దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది.

మిలిటరీ డైట్

ఈ ఆహారం రోజుకు 1000 కేలరీలు మాత్రమే తీసుకుంటుందని అంచనా. మీ ఎత్తు 4'8 కాబట్టి మీరు 24/7 నిద్రపోతే మాత్రమే ఈ ఆహారం పని చేస్తుంది మరియు సాల్టెడ్ చిప్స్, టోస్ట్ మరియు తయారుగా ఉన్న ట్యూనాను మాత్రమే తినాలి. తక్షణ ప్రమాదాలలో హైపోగ్లైసీమియా, మైకము మరియు తేలికపాటి తలనొప్పి ఉంటాయి, ఇవి బరువు పెరగడానికి దారితీస్తాయి .

వైద్యుడు పర్యవేక్షించే వైద్యుడు పర్యవేక్షించే "ప్రక్షాళన పద్ధతులు "డాక్టర్-మేడ్" ఉత్పత్తులు అని పిలవబడేవి ఇతర %ఎతీబస్త్రం% షధాలతో సంకర్షణ చెందుతాయి మరియు ఇతర దుష్ప్రభావాలకు కారణం కావచ్చు. వాటిని పరిశోధించడానికి లేదా అంచనా వేయడానికి తగిన వనరులు వారికి ఉండకపోవచ్చు. తాము పోషకాహార నిపుణులు అని చెప్పుకోవడం ద్వారా వైద్య వృత్తిని వాణిజ్యపరంగా సంప్రదించే వ్యక్తులను ఖచ్చితంగా నివారించండి.

బొగ్గు మరియు క్లే డైట్

శరీర వ్యర్థాలను తొలగించడానికి మట్టి మరియు బొగ్గును ఉపయోగిస్తున్నట్లు కొందరు సోషల్ మీడియాలో క్రాల్ చేస్తున్నారు. దీనికి శ్రద్ధ అవసరం ఎందుకంటే ప్రాణాంతక పరిస్థితులలో అదనపు విషాన్ని తొలగించడానికి ఆనువత్రులు బొగ్గును ఉపయోగించినప్పుడు, సగటు ఆరోగ్యకరమైన వయోజన పేగు ఇన్ఫెక్షన్లతో బాధపడుతుంటాడు.

డైట్

గర్భధారణ సమయంలో ఉత్పత్తి చేయబడిన "హ్యూమన్ కోరియోనిక్ గోనాడోట్రోపిన్" అనే హార్మోన్ను సూచిస్తుంది. ఈ ఆహారంలో ఈ హెచ్‌సిజి ఇంజెక్షన్‌ను మీ శరీరంలోకి ఇంజెక్ట్ చేయడం మరియు రోజుకు 800 కేలరీలు తినడం, ఒకేసారి ఒక కూరగాయ మాత్రమే మరియు వ్యాయామం చేయడం వంటివి ఉంటాయి.

ఖాళీ కడుపుతో వ్యాయామం?

ఖాళీ కడుపుతో వ్యాయామం చేయాలా? లేక వ్యాయామానికి సరిపడా శక్తిని సమకూర్చుకోవడం కోసం వ్యాయామానికి ముందు ఆహారం తీసుకోవాలా? నిపుణులు ఏమంటున్నారంటే....ఏ వ్యాయామానికి ముందైనా పొట్ట నిండుగా ఉండకూడదు. సాధారణంగా ఉదయం చేసే వర్కవుట్లు గంటకు మించి కొనసాగవు. ఈ పాటి వ్యాయామానికి సరిపడా శక్తి మన శరీరానికి ఉంటుంది. కండరాల్లో, కాలేయంలో నిల్వ ఉండే గ్లైకోజన్ ద్వారా వ్యాయామానికి అవసరమైన శక్తి అందుతుంది. అయితే పరగడుపున చేసే వ్యాయామం వల్ల ఒరిగే ప్రయోజనాలు, దుష్ప్రయోజనాల గురించిన సందేహాల స్పష్టత కోసం బ్రిటన్‌లోని నార్తంబ్రియా యూనివర్శిటీలో అధ్యయనాలు చేపట్టారు. ఖాళీ కడుపుతో వ్యాయామాలు చేయవచ్చా? అలా చేయడం వల్ల ఆ తర్వాత అవసరానికి మించి ఆహారం తినే అవకాశాలు ఉన్నాయా? మొత్తంగా కరిగే కొవ్వు ఎంత? ఈ మూడు ప్రశ్నలకు సమాధానాల కోసం 12 మంది పురుషుల మీద ప్రయోగాలు చేపట్టడం జరిగింది. వీరిలో ఆరుగురికి ఉదయం అల్పాహారం తినిపించి, మిగతా ఆరుగురికి తినిపించకుండా ట్రెడ్‌మిల్ వ్యాయామం చేయించారు. ఆ తర్వాత జరిపిన పరీక్షల్లో అల్పాహారం తిన్న అభ్యర్థుల శరీరాల్లో వ్యాయామానికి అవసరమైన శక్తి వారి శరీరంలో ముందు నుంచీ నిల్వ ఉన్న చక్కెర నిల్వల నుంచే సమకూరినట్టు తేలింది. అలాగే ఖాళీ కడుపుతో వ్యాయామం చేసినవాళ్లు ఆ తర్వాత అవసరానికి మించి ఆహారం తీసుకోలేదు. అంతేకాకుండా ఇలా ఖాళీ కడుపుతో వ్యాయామం చేసినవాళ్లలో, అల్పాహారం తీసుకున్నవారి కంటే 20శాతం ఎక్కువ క్యాలరీలు ఖర్చయ్యాయి. దీన్నిబట్టి ఖాళీ కడుపుతో వ్యాయామం చేయడం వల్ల కొవ్వు అధికంగా కరుగుతున్నట్టు తేలింది. కాబట్టి ఉదయంపూట వ్యాయామాలు చేసేవాళ్లు ఖాళీ కడుపుతోనే మొదలుపెట్టడం మేలు.

పోషకాహార లోపం ఇలా దూరం!

శాకాహారంలో పోషకాహార లోపం తలెత్తే అవకాశాలు ఎక్కువ. నాడుల ఆరోగ్యానికి కీలకమైన విటమిన్ బి12 లోపాన్ని సప్లిమెంట్లతో అధిగమిస్తూ, పరిపూర్ణ ఆరోగ్యానికి అవసరమైన అదనపు పోషకాలను ఆహారంలో చేర్చుకోవాలి.విటమిన్ బి12 దొరికే పదార్థాలు: అనీమియా, అటాక్సియా, జ్ఞాపకశక్తికి సంబంధించిన సమస్యలతో కూడిన విటమిన్ బి12 లోపాన్ని అధిగమించడం కోసం మల్లీవిటమిన్లు, ఐరన్, మెగ్నీషియం, పీచు అధికంగా ఉండే సోయా బీన్స్, బాదం పాలు, మష్రూమ్స్, అవకాడొలను ఎక్కువగా తీసుకుంటూ ఉండాలి.

ఐరన్ పుష్కలంగా: రక్తవృద్ధికి, హీమోగ్లోబిన్, మయోగ్లోబిన్ తయారీకి ఐరన్ అవసరం. చిక్కుళ్లు, పప్పుదినుసుల ద్వారా ఈ పోషకాలను భర్తీ చేసుకోవచ్చు. వీటిలో ఉండే ఐరన్, ఫోలేట్, మెగ్నీషియం, పొటాషియంలను శరీరం శోషించుకోవాలంటే తప్పనిసరిగా సి విటమిన్ కలిగి ఉండే సిట్రస్ పండ్లు, కూరగాయలు తీసుకోవాలి.

నట్స్, సీడ్స్: సబ్జా, పొద్దుతిరుగుడు, ఫ్లాక్స్, పుచ్చ, గుమ్మడి విత్తనాల్లో మోనోశాచురేటెడ్ ఫ్యాట్స్, కొవ్వులు, విటమిన్లు, పీచు, ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి పోషకాహార లోపాలను నివారిస్తాయి.

ఆకుకూరలు: ప్రొటీన్, డైటరీ ఫైబర్, విటమిన్ ఎ, కె, సి, కెరోటినాయిడ్లు, ఫోలేట్, మాంగనీసు వీటిలో ఉంటాయి. ఇవి రక్తలేమి, పోషకాహార లోపాలను నివారిస్తాయి. పాలకూర, బ్రొకొలి, ఆకుపచ్చని కూరగాయలతో ఎముకలు బలపడడంతో పాటు వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది.

సినిమాసోర్టి

'మిషన్ ఇంపాజిబుల్' కోసం జర్నలిస్టుగా మారిన స్టార్ హీరోయిన్..!



'ఝుమ్మందినాధం' సినిమాతో టాలీవుడ్ లో హీరోయిన్ గా పరిచయమైన తాప్సీ పన్నూ.. ఇప్పుడు బాలీవుడ్ లో వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్ గా వెలుగొందుతోంది. అయితే తెలుగులో చివరగా 'గేమ్ ఓవర్' అనే హిందీ తమిళ బైలింగ్విల్ లో కనిపించిన తాప్సీ.. ''మిషన్ ఇంపాజిబుల్'' మూవీతో మళ్ళీ టాలీవుడ్ లో ఎంట్రీ ఇస్తోంది.'ఏజెంట్ సాయి శ్రీనివాస్' ఫేమ్ స్వరూప్ ఆర్.ఎస్.జె దర్శకత్వంలో 'మిషన్ ఇంపాజిబుల్' సినిమా తెరకెక్కుతోంది. ఇది తిరుపతికి దగ్గరలోని ఓ గ్రామంలో జరిగే హంటింగ్ ఫిల్మ్ అని తెలుస్తోంది. ఇందులో స్వరూప్ ఓ డిటెక్టివ్ గా నటిస్తున్నారని తెలుస్తోంది. మ్యాట్నీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్ పై నిరంజన్ రెడ్డి – అన్వేష్ రెడ్డి లు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాప్సీ ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్ లో జరుగుతోంది.సినిమా షూటింగ్ లో తాప్సీ కూడా జాయిన్ అయినట్లు చిత్ర యూనిట్ ఇటీవలే వెల్లడించారు. అయితే తాజాగా ఈ చిత్రంలో ఈ బ్యూటీ పోషిస్తున్న పాత్ర గురించి ఓ న్యూస్ బయటకు వచ్చింది. 'మిషన్ ఇంపాజిబుల్' మూవీలో తాప్సీ ఓ స్వతంత్ర జర్నలిస్ట్ గా కనిపిస్తుందని టాక్ నడుస్తోంది. మార్క్ కె రాబిన్ సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి దీపక్ యారగర సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు.ఇదిలా ఉండగా తాప్సి ప్రధాన పాత్రలో తెరకెక్కిన 'హసీన్ దిల్ రూబా' చిత్రం ఇటీవలే ఓటీటీ వేదికగా విడుదలై మంచి టాక్ తో నడుస్తోంది. ఈ ముద్దుగుమ్మ ప్రస్తుతం హిందీలో 'రష్మీ రాకెట్' 'లూప్ లాపేట' 'దొబారా' 'శభాష్ మిథు' వంటి చిత్రాల్లో నటిస్తోంది. అలానే తమిళ్ లో 'జనగణమన' 'అనబెల్లె సుబ్రహ్మణ్యం' 'ఏలియన్' వంటి చిత్రాల్లో తాప్సీ కీలక పాత్రలు పోషిస్తోంది.ఇకపోతే మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి తో కలిసి తాప్సీ నటించిన హారర్ కామెడీ థ్రిల్లర్ డిస్నీ ం హాట్ స్టార్ ఓటీటీలో డైరెక్ట్ డిజిటల్ రిలీజ్ కి రెడీ అయినట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీలో బిజీ హీరోయిన్లలో ఒకరిగా కొనసాగుతోన్న తాప్సీ.. ఇప్పుడు ప్రొడ్యూసర్ గా మారుతోంది. ఈ మేరకు 'అవుట్ సైడర్స్ ఫిలింస్' అనే పేరుతో ఓ నిర్మాణ సంస్థను ప్రారంభించిన ఈ బ్యూటీ.. న్యూ టాలెంట్ ని ఇండస్ట్రీకి పరిచయం చేస్తానని చెబుతోంది.ఈ నేపథ్యంలో హెూమ్ బ్యానర్ లో జీ స్టూడియోస్ మరియు నిర్మాత ప్రంజల్ ఖండ్ దియాలతో కలిసి తాప్సీ ప్రధాన పాత్రలో 'బ్లర్' అనే చిత్రానికి శ్రీకారం చుట్టారు. అజయ్ భల్ దర్శకత్వంలో ఈ సినిమా తెరకెక్కుతోంది తాప్సీ ఈ చిత్రాన్ని నిర్మించనుంది. ఇప్పటికే విడుదలైన 'బ్లర్' ఫస్ట్ లుక్ సినిమాపై ఆసక్తిని కల్గించింది. 2022లో ఈ చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు వెల్లడించారు.

'విరాటపర్వం' డైరెక్టర్ పట్టుదల

రానా హీరోగా సాయి పల్లవి హీరోయిన్ గా ప్రియమణి కీలక పాత్రలో నటించిన విరాటపర్వం సినిమా షూటింగ్ వారం రోజులు మాత్రమే బ్యాలన్స్ ఉంది. విరాట పర్వం సినిమా షూటింగ్ అతి త్వరలోనే పూర్తి చేసి ప్రముఖ ఓటీటీ ద్వారా విడుదల చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారంటూ వార్తలు వచ్చాయి. ఇటీవల సురేష్ బాబు ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ తమ నిర్మాణ భాగస్వామ్యంలో రూపొందుతున్న సినిమాల విడుదల విషయంలో మేము నిర్ణయం తీసుకోలేమని..ఆ సినిమాల నిర్మాతల నిర్ణయంతో ఏకీభవించడం తప్ప మేము విడుదల అడ్డుకోలేమని ప్రకటన చేసి మరిన్ని సినిమాలు కూడా ఓటీటీ ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని అనధికారికంగా కొన్ని సినిమాల డైరెక్ట్ రిలీజ్ విషయంలో క్లారిటీ ఇచ్చాడు. ఇండస్ట్రీ వర్గాల్లో విరాటపర్వం ఓటీటీ ద్వారా విడుదల అయ్యే అవకాశం ఉందని ప్రచారం మొదలు అయ్యింది. ఆ వార్తలపై దర్శకుడు వేణు ఉడుగుల స్పందించాడు.విరాటపర్వం చిత్ర దర్శకుడు వేణు ఉడుగుల గతంలోనే తమ సినిమాను థియేటర్ రిలీజ్ కు ప్లాన్ చేస్తున్నామని అన్నాడు. తాజాగా మీడియా వర్గాల్లో జరుగుతున్న చర్చ నేపథ్యంలో ఆయన మళ్లీ స్పందించాడు. తమ సినిమాను ఓటీటీ లో విడుదల చేయాలని భావించడం లేదని.. సినిమా ను ఖచ్చితంగా థియేటర్ ల్లో విడుదల చేయబోతున్నట్లుగా ఆయన పేర్కొన్నాడు.ఈ సినిమా షూటింగ్ ముగియకుండానే ప్రముఖ ఓటీటీ భారీ ఆఫర్ ను ఇచ్చిందట. నిర్మాత ఆ ఆఫర్ విషయంలో ఆలోచిస్తున్నాడని.. రానా కూడా ఓటీటీ విడుదల విషయంలో వ్యతిరేకంగా లేకపోవడం వల్ల త్వరలోనే విరాటపర్వం ఓటీటీ విడుదల అవ్వడం ఖాయం అంటూ అంతా అనుకుంటున్నారు.ఇలాంటి సమయంలో వేణు ఉడుగుల ప్రకటన తో థియేటర్ల లో మాత్రమే విడుదల అయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. విరాట పర్వం సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసి వెంటనే థియేటర్లు పూర్తి స్థాయిలో రన్ అయిన సమయంలో విడుదల చేస్తామని ఆయన పట్టుదలతో ఉన్నాడు. డైరెక్టర్ ఓటీటీ ద్వారా కంటే థియేటర్ల ద్వారా విడుదల చేయాలనే పట్టుదలతో ఉన్నాడు. ఇప్పటి వరకు నిర్మాతలను ఒప్పిస్తూ వచ్చిన ఆయన సినిమా ను మరి కొన్ని రోజుల పాటు పట్టుదలతో ఓటీటీకి ఇవ్వకుండా కాపాడగలిగితే థియేటర్లలో విడుదల అయ్యే అవకాశం ఉంది.దర్శకుడు చాలా పట్టుదలతో ఉండటం వల్ల నిర్మాతలు కూడా ప్రస్తుతం విరాట పర్వం విడుదల విషయంలో ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవాలని అనుకోవడం లేదట. అయితే వెంటనే థర్డ్ వేవ్ వస్తే మాత్రం విరాటపర్వం సినిమా ఓటీటీ విడుదల తప్పక పోవచ్చు అంటున్నారు. నిర్మాతల శ్రేయస్సు కూడా దృష్టిలో పెట్టుకుని సినిమా లను ఓటీటీలో విడుదల చేయక తప్పడం లేదని కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.దర్శకుడు వేణు ఉడుగుల కూడా మరింత ఆలస్యం అయితే అప్పుడు ఓటీటీకి ఓకే చెప్తాడేమో చూడాలి. విరాట పర్వం సినిమా నక్సలైట్ బ్యాక్ డ్రాప్ తో రూపొందిన విషయం తెల్సిందే. సాయి పల్లవి లుక్ మరియు ఆమె పాత్ర ప్రస్తుతం ఇంట్రెస్టింగ్ చర్చ జరుగుతోంది.

రొమాంటిక్ ఇంటెన్స్ డ్రామాగా 'చరిత కామాక్షి'..!

నవీన్ బేతిగంటి – దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలతో నూతన దర్శకుడు స్రీలంక చందు సాయి తెరకెక్కిస్తున్న తాజా చిత్రం ''చరిత కామాక్షి''. నవీన్ బేతిగంటి – దివ్య సమర్పణలో ఫైర్ ఫ్లై ఆర్ట్స్ బ్యానర్ పై రజనీ రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. రొమాంటిక్ ఇంటెన్స్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. 'చరిత కామాక్షి' అనే టైటిల్ తోనే అందరి దృష్టిని ఆకర్షించిన ఈ సినిమా పై ఇండస్ట్రీ ట్రేడ్ వర్గాల్లో ఆసక్తి పెరిగింది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్ ని చిత్ర యూనిట్ విడుదల చేసింది.''చరిత కామాక్షి'' చిత్రంలో లీడ్ రోల్స్ పోషించిన నవీన్ బేతిగంటి – దివ్య శ్రీపాదలతో పొయెటిక్ ఫీల్ వచ్చేలా ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ ని డిజైన్ చేశారు దర్శకులు స్రీలంక చందు సాయి. హీరోహీరోయిన్లు ఇద్దరూ ఓ బెడ్ పై వ్యతిరేక దిశలో పడుకొని ఒకరినొకరు చూసుకుంటున్నారు. ఈ పోస్టర్ అనూహ్య స్పందన తెచ్చుకొని ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. యూత్ ఆడియెన్స్ తో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్ని సంపూర్ణంగా ఆకట్టుకునే రీతిన ఈ సినిమాను దర్శకుడు తెరకెక్కించారని నిర్మాత రజనీ రెడ్డి తెలిపారు.'చరిత కామాక్షి' చిత్రంలో పృథ్వీరాజ్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ చిత్రానికి అబు మ్యూజిక్ డైరెక్టర్ గా పని చేస్తుండగా.. రాకీ వనమాలీ సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కొడటి పవన్ కళ్యాణ్ ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. శివ ఎమ్ఎస్కే ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా వ్యవహరిస్తున్నారు. 'చరిత కామాక్షి' సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

'సంజీవని' లఘు చిత్రానికి టాలీవుడ్ దర్శకుల ప్రశంసలు..!

డిజిటల్ ప్లాట్ ఫార్మ్స్ అందుబాటులోకి వచ్చిన తర్వాత యంగ్ స్టర్స్ కి అవకాశాలకు కొదువ లేకుండా పోయింది. కొత్త ఆలోచనలతో ప్రేక్షకులను ఒప్పించగలిగే కొత్త కాన్సెప్ట్ లను ఎంచుకొని.. లఘు చిత్రాలుగా మలిచి మెప్పించే ప్రయత్నం చేస్తున్నారు. వారిలో కొందరు సామాజిక అంశాలను కథాంశాలుగా తీసుకొని చిత్రాలుగా రూపొందిస్తుంటే.. మరికొందరు కమర్షియల్ – అడల్ట్ కంటెంట్ తో షార్ట్ ఫిలిమ్స్ చేస్తున్నారు. ఈ క్రమంలో కొన్ని లఘు చిత్రాలు జాతీయ స్థాయిలో – ఇంటర్నేషనల్ లెవల్ లో గుర్తింపు తెచ్చుకొని.. ఎన్నో అవార్డులు అందుకుంటున్నాయి. అలాంటి వాటిలో "సంజీవని" షార్ట్ ఫిలిం గురించి ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు.'మన తాత్కాలిక జీవితాలకు శాశ్వత విలువలు అందించే కథ' అంటూ సందేశాత్మక అంశాలతో రూపొందిన "సంజీవని" చిత్రాన్ని మహేష్ వివాజియన్ తెరకెక్కించారు. గోనె శ్రీనివాసులు ఈ లఘు చిత్రానికి స్టోరీ – స్క్రీన్ ప్లే అందించగా.. రేఖా శ్రీనివాసులు దీన్ని నిర్మించారు. ఈ చిత్రం ద్వారా అవయవదానం గురించి.. దాని అవసరం గురించి చక్కని సందేశాన్ని అందించారు. మనిషి మరణించిన తర్వాత కూడా అవయదానం వల్ల బ్రతికే ఉంటారని.. ఆ విధంగా ఇతరులకు సహాయపడగలడని.. కానీ అలాంటి మనిషి శరీరాన్ని భూమిలో పాతి పెట్టడమో? దహనం చేయడమో సరైంది కాదని ఈ షార్ట్ ఫిలిం ద్వారా చెప్పే ప్రయత్నం చేశారు.అవయవదానం గురించి తెలియజెప్పే ''సంజీవని'' షార్ట్ ఫిలిం పలు అంతర్జాతీయ షార్ట్ ఫిలిం ఫెస్టివల్ లలో ప్రదర్శించడమే కాకుండా.. ఎన్నో అవార్డులను గెలుచుకుంది. ప్రముఖ దర్శకులు ఇంద్రగంటి మోహన్ కృష్ణ – వేణు ఊడుగుల కూడా ఈ లఘు చిత్రాన్ని ప్రశంసించారు. "పల్లెటూరి మనుషులు వారి మనస్తత్వాలు ఎలా ఉంటాయి.. ఆ ఎమోషన్స్ ని చాలా అద్భుతంగా చూపించారు. ఇలాంటి షార్ట్ ఫిల్మ్స్ చాలా అరుదుగా వస్తాయి. ప్రతి ఒక్కరూ తప్పకుండా చూడాల్సిన ఫిలిం ఇది" అని ఇంద్రగంటి మెచ్చుకున్నారు.''చసంజీవని నేటి ప్రపంచానికి కన్ను తెరిపిస్తుంది. మహేష్ దర్శకత్వం వహించిన ఈ అవార్డు విన్నింగ్ లఘు చిత్రం చూసినందుకు సంతోషంగా ఉంది. ఎడిటింగ్ మరియు సినిమాటోగ్రఫీ ఈ విలువైన కథను పూర్తి చేశాయి. ఇంత మంచి ప్రాజెక్ట్ అందించినందుకు మొత్తం బృందానికి అభినందనలు" అని వేణు ఊడుగుల ప్రశంసించారు.ఈ చిత్రానికి ప్రశాంత్ సంగీతం సమకూర్చగా.. శ్రవణ్ కుమార్ సినిమాటోగ్రఫీ అందించారు. బేబీ నియతి – జీవీ బాబు – ఆర్జే విక్కీ – శ్రీధర్ – ప్రభాకర్ – రాధమ్మ ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించారు. దర్శకుడు మహేష్ దీనికి డైలాగ్స్ తో పాటుగా పాటలు కూడా రాశారు. ఫీల్ గుడ్ ఎమోషనల్ షార్ట్ ఫిలిం "సంజీవని" ప్రస్తుతం %వీశ% ప్లేయర్ లో స్ట్రీమింగ్ అవుతోంది.

"మీరు గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలని విశ్వసిస్తే,
మీరు స్వయం సహాయాన్ని నమ్ముతారు, ఇది ఉత్తమ సహాయం"
——డా. బి.ఆర్ అంబేడ్కర్

BUSSINESS v/s SOCIAL ENGINEERING

20 సంవత్సరాల స్నేహ గ్రూప్ ప్రయాణం
వ్యాపారమా...? లేక సోషల్ ఇంజనీరింగా...?

మీరే చెప్పండి

BUSSINESS
వ్యాపారం ద్వారా వచ్చే లాభాన్ని పార్టనర్స్ గాని డైరెక్టర్ గాని పంచుకోవడాటాన్ని వ్యాపారం (Bussiness) అంటారు

SOCIAL ENGINEERING
సంస్థ నిర్వహించే కార్యకలాపాల ద్వార వచ్చే లాభం మొత్తాన్ని సొసైటీ మార్పు కోసం,పేదల అభివృద్ధి కొరకు,విద్య కొరకు,ఆరోగ్యం కొరకు వాడటాన్ని సోషల్ ఇంజనీరింగ్ అంటారు.

స్నేహ చిట్స్ లో కంపెనీకి వచ్చే లాభాల్ని చారిటీకి వాడుతూ మెంబర్స్‌కు వచ్చే లాభాలను మెంబర్స్‌కు ఇవ్వటం జరుగుతోంది

అంబేడ్కర్ టీవీ నిర్మాణం కొరకు స్నేహ మ్యాక్స్ లో డిపాజిట్ చేసిన వారందరికీ వారికి ఇవ్వాల్సిన ఇంట్రెస్ట్ (Interest)ని ఇచ్చి ఆ డిపాజిట్ ని మెంబర్స్‌కి అప్పులు ఇచ్చి,రికవర్ చేసిన తర్వాత వచ్చే లాభాల మొత్తాన్ని అంబేడ్కర్ టీవీ ఛానల్‌ను నడపటానికి వినియోగిస్తున్నాం

అంబేడ్కర్ టీవీ ఛానల్
సామాజిక దృక్పథంతో బహుజన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, తద్వారా పరిష్కారమార్గంలోకి తీసుకెళ్లడానికి ప్రయత్నం చేస్తుంది

మహిళలు సాధించిన పురోగతి స్థాయి ద్వారా నేను సమాజ పురోగతిని కొలుస్తాను.
——డా. బి.ఆర్ అంబేడ్కర్

జై పూలే జై భీమ్ జై బహుజన జై భారత్

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com